# ప్రజావాణికి వచ్చే సమస్యలను అధిక ప్రాధ్యానత ఇచ్చి పరిష్కరించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2 లో..


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16, మే 2023 | 16 పేజీలు


# ప్రైవేట్ ఆసుపత్రుల దందా



- డబ్బు సంపాదనే ధ్యేయంగా... లింగనిర్ధారణ పరీక్షలు.. అబార్షన్లు..
- మాతృదినోత్సవం నాడే లింగనిర్ధారణ చేసి ఆడజన్మను చిదిమేసిన వైద్యులు...
- పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..



**జమ్మికుంట , ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా కొనసాగుతూ మాతృదినోత్సవం నాడే లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలియడంతో కాసుల కోసం కక్కుర్తిపడి గర్బంలోనే ఆడజన్మను చిదిమేసిన కాసాయి వైద్యుల ఉదాంతం.. సభ్య సమాజానికి సిగ్గుపడేలా చేసింది. లక్షలాది రూపాయల ప్రజల సోమ్మును జీతాలుగా తీసుకుంటూ వారి సొంత ఆసుపత్రిలో అక్రమ సంపాదనే ధ్యేయంగా ఆర్‌ఎంపి డాక్టర్లను ఏజెంట్లుగా నియమించుకుని చుట్టూ 10మండలాల పరిధిలోని అమాయక ప్రజలకు తప్పుడు సూచనలు చేస్తూ లక్షలాది రూపాయలు గుంజుతూ లింగానిర్ధారణ పరీక్షలు.. అబార్షన్లు.. కొనసాగిస్తున్న కాసాయి వైద్యులు నిజస్వరూపం సోమవారం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వైద్యాధికారిని (డిఎంఅండ్‌హెచ్‌వో) లలితాదేవి, మండల తహసిల్దార్ రాజేశ్వరి, సిఐ రమేష్‌లు ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన వైద్యుల బృందం ఏకకాలంలో

2వపేజీలో...

# దంచికొడుతున్న ఎండలు



- వడగాల్పులతో సోమ్మసిల్లుతున్న జనం..
- వృద్దులు, పిల్లలు జర జాగ్రత్త..

**జమ్మికుంట , ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు హుజురాబాద్ డివిజన్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. వడగాల్పులు, ఉక్కపోతలతో జనం సోమ్మసిల్లిపోతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో సోమవారం గ్రామాలలో ఎండ తీవ్రత నిప్పులు కొలిమిగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు

2వపేజీలో...

## చివరి గింజ వరకు రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు

- 3.49లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు తయారు చేశాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



2వపేజీలో...







# జమ్మికుంటలో ప్రైవేట్ ఆసుపత్రుల దందా



తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారిని లలితాదేవి

మొదటి పేజి తురువాయి..

జమ్మికుంట పట్టణంలోని విజయసాయి ఆసుపత్రి, సప్తగిరి హాస్పిటల్, మమత హాస్పిటల్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం సృష్టికి స్త్రీయే మూలం అని లింగనిర్ధారణ పరీక్షల నిర్వహించరాదని, ఆబార్షన్లు చేయరాదని ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన, ఎన్ని జివోలు తీసుకువచ్చిన కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో బేఖాతరు చేస్తున్నారు.దనసంపాదనే ధ్యేయంగా పలు ఆసుపత్రులు కులాలను, మతాలను అడ్డుపెట్టుకుని ఉన్నతాధికరులనే బ్లాక్ మెయిల్ చేస్తూ ఆసుపత్రిలు కొనసాగిస్తున్న సంఘటనలు కోకోల్లలు, జమ్మికుంటలో ఈ తనిఖీలలో విజయసాయి హాస్పిటల్‌లో మానకొండూర్ మండలం వన్నారం గ్రామానికి చెందిన 28సంవత్సరాల మహిళ మొదటి కాన్పులో ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఇప్పుడు మళ్లి గర్భం దాల్చడంతో ఆ మహిళ మానకొండూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసిర్ కిట్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నది. శుక్రవారం ఉదయం జమ్మికుంట పట్టణంలోని విజయసాయి హాస్పిటల్ డాక్టర్ సురంజన్, డాక్టర్ లావణ్యల వద్ద వైద్య పరీక్షలు నిర్వహించుకోగా 5నెలల గర్భం అని వారు తెలిపారు. మొదటి కాన్పులోనే ఆడపిల్ల పుట్టినందున రెండోవ కాన్పులో అమ్మాయా.. అబ్బాయా అని తెలుసుకోవడానికి డాక్టర్ లావణ్యతో సమలోచనలు చేయగా, లింగానిర్ధారణ పరీక్షకు 7వేల రూపాయలు ఆడపిల్ల అని నిర్ధారణ జరిగితే అబార్షన్ కోసం 30వేల రూపాయలు మొత్తం 37వేల రూపాయలు సంబంధిత మహిళ దగ్గర తీసుకుని అల్ట్రా సౌండ్‌లో లింగా నిర్ధారణ పరీక్షలు చేసి మళ్లి ఆడపిల్ల పుడుతుందని నిర్ధారించి తెలుపడంతో శుక్రవారం సాయంత్రం సదరు గర్భిణీ మహిళకు డాక్టర్ సురంజన్, డాక్టర్ లావణ్యలు అబార్షన్ చేసినట్లు బాధిత మహిళ ఆసుపత్రి తనిఖీలలో డిఎంఆండ్‌హచ్‌వో లలితాదేవి, ఎమ్మార్వో రాజేశ్వరికి తెలిపింది. దీనితో బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసిల్దార్ రాజేశ్వరి పంచానామా లేఖతో డిఎంఆండ్‌హెచ్‌వో జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. వెంటనే సిఐ రమేష్ కేసు నమోదు చేసారు. బాధిత మహిళ మొదట సమస్యను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించగా జిల్లా వైద్యాధికారిని లలితాదేవికి పక్క సమాచారం ఉండడంతో మానకొండూర్ ఆరోగ్య కేంద్రంలో కేసిఆర్ కిట్ నమోదు లిస్ట్‌లో పరిశీలించడంతో సంబంధిత మహిళ పేరు, ఊరు పట్టుబడింది. దీనితో వైద్యాధికారిని గట్టిగా ప్రశ్నించగా తదుపరి జరిగిన సంఘటనపై మొత్తం పూసగుచ్చినట్లు వివరించింది. జమ్మికుంట పట్టణంలో మమత హాస్పిటల్, సప్తగిరి హాస్పిటల్ లో లింగానిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు జరిగిన కేసులను ఆధారాలతో సేకరించిన జిల్లా వైద్యాధికారిని బృందం సులిశితంగా విచారణ చేస్తుంది. జయశంకర్ భూపాలపల్లికి చెందిన పలువురు మహిళలకు లింగానిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లుగా జిల్లా వైద్య బృందం వద్ద సంబంధిత ఆసుపత్రులలో ఆధారాలు లభించాయి. గడిచిన 5సంవత్సరాల కాలంలో జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్ఎంపి డాక్టర్ల సహాకారంతో వందలాది మందికి లింగా నిర్ధారణ, అబార్షన్లు ఇక్కడి ప్రైవేట్ ఆసుపత్రులలో చేసినట్లు పెద్ద మొత్తంలో పేషంట్ల ఆర్థిక స్తోమత బట్టి లక్షలాది రూపాయలు ఆసుపత్రుల యాజమాన్యాలు దోచుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ లింగ నిర్ధారణ, అబార్షన్ల కేసులలో అనేక మంది ఆర్ఎంపి డాక్టర్ల పాత్ర ఉన్నట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది. సాయంత్రం 7గంటలు కావస్తున్నప్పటికి మమత హాస్పిటల్, సప్తగిరి హాస్పిటల్‌లో అధికారులు తనిఖీ నిర్వహిస్తూనే ఉన్నారు.



బాధిత మహిళ నుండి వివరాలు సేకరిస్తున్న తహసిల్దార్ రాజేశ్వరి

## ఇద్దరు డాక్టర్ల సస్పెన్షన్... పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..

జమ్మికుంట పట్టణంలోని విజయసాయి హాస్పిటల్‌లో మానకొండూర్ మండలం వన్నారం గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు, తహసిల్దార్ రాజేశ్వరి పంచానామాతో జిల్లా వైద్యాధికారిని లలితాదేవి ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ ఎ రమేష్ కేసు నమోదు చేయగా, ఆ వెంటనే జిల్లా డిఎంఆండ్‌హెచ్‌వో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా ఉద్యోగం చేస్తూ పెద్ద మొత్తంలో జీతబత్యాలు పొందుతూ జమ్మికుంటలో ప్రైవేట్ నర్సింగ్ హోం నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డ డాక్టర్ సురంజన్, డాక్టర్ లావణ్యలను డిఎంఆండ్‌హెచ్‌వో లలితాదేవి సస్పెండ్ చేసారు. హాస్పిటల్ లో ఆరుగురు పేష ంట్లు బెడ్స్‌పై ఉండడంతో ఆసుపత్రి సీజ్ చేయలేకపోయారు. లింగానిర్ధారణ పరీక్షలు నిర్వహించిన రూమును జిల్లా అధికారులు సీజ్ చేసారు. పేషంట్లు డిశ్చార్జ్ అయిన మరుక్షణమే ఆసుపత్రి సీజ్ చేసి వారు వైద్యం నిర్వహించకుండా తగు చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారిని తెలిపారు.

## ఉమ్మడి జిల్లా మంత్రి జోక్యం....

జమ్మికుంట పట్టణంలో విజయసాయి ఆసుపత్రిలో జరిగిన సంఘటనలపై ఆసుపత్రి సీజ్ చేయద్దంటూ వారిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయవద్దంటూ ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి జిల్లా వైద్యాధికారిని లలితాదేవిని ఫోన్‌లో ఆధేశించారు. అక్కడే ఉన్న విలేకరుల ముందు తమ ప్రమేయం ఏమిలేదని, జమ్మికుంట పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు సిహెచ్‌ఆఫ్‌డబ్ల్యూ (కమీషనర్ ఆఫ్ హెల్త్ ఆండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) అధికారుల ఆధేశాల మేరకు, సిఎంవో కార్యలయం ఆధేశాల మేరకు తాము తనిఖీలు నిర్వహిస్తున్నామని, సిఎంవో కార్యలయం నుండి ఆధేశాలు ఇప్పిస్తే తాము విరమించుకుంటామని జిల్లా వైద్యాధికారిని అనడంతో ఆ ఆమాత్యులు సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారు.

## జమ్మికుంట పట్టణ ప్రజల డిమాండ్ ....

జమ్మికుంట పట్టణంలో నర్సింగ్ హోం నిర్వహిస్తున్న యాజమాన్యాలు కనీస మౌళిక సదుపాయాలు సమకూర్చలేదని, సంబంధిత వైద్యశాఖ అనుమతులు లేవని, నిబంధనలు ఉల్లంఘిస్తూ అర్హతలు లేని కొందరూ వైద్యులతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోంలను తనిఖీలు నిర్వహించి వారి 5సంవత్సరాలు రికార్డులను స్వాధీనం చేసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిల్డ్రన్ ఆసుపత్రులలో లక్షల రూపాయలు దోచుకుంటున్నారని, అనేక మంది పెట్టుబడిదారులు ఆసుపత్రులను ఏర్పాటు చేసి దూర ప్రాంతాల నుండి అర్హత లేని వైద్యులను తీసుకువచ్చి ఆసుపత్రులు నడిపిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపించారు.



# చివరి గింజ వరకు రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: గత రెండు రోజులుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు హుజురాబాద్ డివిజన్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. వడగాల్పులు, ఉక్కపోతలతో జనం సొమ్మసిల్లిపోతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో సోమవారం గ్రామాలలో ఎండ తీవ్రత నిప్పులు కొలిమిగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సమావేశం గురించి వివరించారు. రఅకాల వర్షాల కారణంగా వచ్చిన ఇబ్బందులకు సిఎం కెసిఆర్ వెంటనే స్పందించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకున్నామని, పంట నష్టపోయిన వారికి ప్రతి ఎకరానికి 10వేల రూపాయల చొప్పన మొదటి విడత మంజూరు చేశామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 303 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 3లక్షల 49వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు తయారు చేశామని, జిల్లాలో ఇప్పటి వరకు 92వేల 750 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 89వేల మెట్రిక్ టన్నులను రైస్ మిల్లులకు రవాణా చేశామని, గత సంవత్సరంలో ఇదే సమయానికి 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా మొదటి దశలో 5790 మంది రైతులకు చెందిన 6910 ఎకరాల విస్తీర్ణంలో ప్రతి ఎకరానికి పది వేల రూపాయల చొప్పన మొత్తం 6 కోట్ల 91లక్షల నష్టపరిహారం మంజూరు చేశామని అన్నారు. రెండవ దఫా భారీ వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన నష్టానికి ప్రభుత్వంకు నివేదిక పంపామని, త్వరలో వారికి సైతం ఎకరానికి 10వేల రూపాయల చొప్పన పరిహారం అందిస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తోట వెంకటేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి మైఖేల్ బోస్, సంబంధిత అధికారులున్నారు.

## హుజురాబాద్ డివిజన్‌లో

# దంచికొడుతున్న ఎండలు

మొదటి పేజి తురువాయి..

గురైయ్యారు. గ్రామాలలో వరికోతల సీజన్ కావడంతో రైతులు, రైతు కూలీలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 12గంటల లోపే పనులు ముగించుకుంటున్నప్పటికి అవసరాల నిమిత్తం తప్పనిసరి పరిస్థితులలో కొంతమంది జనం బయటకు వెళ్లి ఎండ బారినపడుతున్నారు. ఇండ్లలో ఉన్న జనానికి వేడి గాలుల వల్ల ఒకటే దాహం, ఉక్కపోత అంతుచిక్కని చెమటలు ఫ్యాన్లు, కూలర్లు ఏమాత్రం పనిచేయలేకపోతున్నాయి. మరోపక్క వాతవారణ శాఖ అధికారులు సోమవారం 45డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు వెల్లడించారు. జమ్మికుంట మండలంతో పాటు పట్టణంలో ఎండ తీవ్రత వల్ల రహదారులు నిర్మానుష్యంగా మారిపోయాయి. ఆర్టీసీ బస్సులలో జనం తిరగడానికి కూడా సహసించలేకపోయారు. తప్పనిసరి పరిస్థితులలో యువత, వృద్ధులు, పిల్లలు తలకు పాగలు కట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లడం కనిపించింది. ఉద్యోగాలకు వెళ్లేవారు తీవ్ర ఇక్కట్లకు గురువుతున్నారు. బానుడి ప్రతాపానికి హుజురాబాద్ డివిజన్ నిప్పుల కొలిమిగా మారిపోతున్నది. గ్రామాలలో వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు వాతవరణంలో ఎండ వేడి రెండు నాలుగు డిగ్రీల వరకు ఇంకా పెంచవచ్చని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. వృద్ధులు, పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో తప్ప మిట్టమధ్యాహ్నం బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



# ప్రజావాణికి వచ్చే సమస్యలను అధిక ప్రాధ్యానత ఇచ్చి పరిష్కరించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 54 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో కొలువుదీరిన కలియుగ ప్రత్యేక దైవం శ్రీవేంకటేశ్వరుడు

-ఆలయ నిర్మాణ అనుమతి పత్రాలను అందజేసిన టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి

-ఈ నెల 31న ఉదయం 7.26 నిమిషాలకు వేదమంత్రోచ్ఛారణాలతో టీటీడీ ఆలయ భూమిపూజ, శంకుస్థాపన

-అదే ప్రాంగణంలో సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం

-10 ఎకరాల్లో రూ.20కోట్లతో కరీంనగర్‌లో అత్యంత సుందరంగా శ్రీవారి ఆలయం

-సీఎం కేసీఆర్ చేయూత, మంత్రి గంగుల కమలాకర్ పట్టుదల, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ కరీంనగర్‌లో కొలువుదీరనున్న శ్రీవారు



**కరీంనగర్, ప్రభాతవార్త :**

కరీంనగర్ కేంద్రంగా ఉత్తర తెలంగాణ ప్రజలకు కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని దర్శంన ంచేరు కాబోతోంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ కరీంనగర్‌లో 10 ఎకరాల స్థలాన్ని టీటీడీ ఆలయానికి కేటాయించారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బొయినపల్లి వినోద్‌కుమార్‌ల తీవ్ర కృషితో కరీంనగర్ వాసులకు ఆ వెంకటేశ్వరుని దర్శన కల సాకారం అవుతుంది. ఈ మేరకు సోమవారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, కరీంనగర్ టీటీడీ ఆలయ నిర్మాణ అనుమతి సత్రాలను రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బొయినపల్లి వినోద్‌కుమార్, టీటీడీ తెలంగాణ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కరరావులకు అందజేశారు. ఈ సందర్భంగా వై.వీ.సుబ్బారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ విజ్ఞప్తి మేరకు ఏపీ సీఎం జగన్ ఆదేశాలతో కరీంనగర్ పట్టణంలో రూ.20కోట్ల వ్యంతో టీటీడీ ఆద్వర్యంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నామని, మే 31వ తేదీన ఉదయం 7.26 నిమిషాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని వేదవంంత్రోచ్చారణాలతో నిర్వహిస్తామన్నారు. అనంతరం అదే ప్రాంగణంలో సాయంత్రం నుండి కరీంనగర్ ప్రజలతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు అందించే విదంగా కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ .. త్వరలోనే వినోద్‌రావు, భాస్కర్‌రావులతో కలిసి తిరుమలకు వెళ్తామని, ఆగమశాస్త్రం ప్రకారం కరీంనగర్ పద్మనగర్‌లో నిర్మించే శ్రీవెంకటేశ్వర ఆలయం యొక్క అంతరాలయం, గోపురాలు, బాహ్యాలయ నిర్మాణాల నమూనాలతో పాటు మూల విరాట్టు, పోటు ప్రసాద వితరణ కేంద్రం, తదితర అన్ని అంశాలను పరిశీలిస్తామన్నారు. అత్యంత త్వరలోనే శ్రీవారి ఆలయ నిర్మాణం పూర్తి చేసి కరీంనగర్‌లో పాటు తెలంగాణ ప్రజలకు ఆ దేవుని ఆశీస్సులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, టీటీడీ బోర్డ్ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, టీటీడీ తెలంగాణ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కరరావు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిరుపమోన సేవలను అందిస్తున్న రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :**

రేకుర్తి కేంద్రంగా గత మూడున్నర దశాబ్దాలుగా నేత్ర చికిత్సలో అసమాన్య ఉచిత సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మడేకర్ లయన్స్ కంటి ఆసుపత్రి అంకిత భావం కలిగిన యాజమాన్యాన్ని, నైపుణ్యం కలిగిన సిబ్బందిని మనస్పూర్తిగా అభినందించాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా రోగులకు నిర్మించిన ప్రత్యేక గదులను ప్రారంభించారు. సోమవారం రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను చూసి ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రల కన్న మిన్నగా పేదలకు ఉచిత కాటరాక్ట్ ఆపరేషన్‌లు చేయడం హర్షదాయకమన్నారు. వీటికి తోడుగా గ్లకోమా, స్క్వింట్ (మెల్లకన్ను సవరణ) వైద్య చికిత్స సౌకర్యాలను కల్పించడంలో యాజమాన్యం చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ఇప్పటి వరకు



రూ.1.6లక్షల కాటరాక్ట్ ఆపరేషన్‌లు నిర్వహించి నిరుపేదలకు నేత్రదానా చేయడం అసమాన్యమని అన్నారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కనిపించని ఆధునిక వైద్య సదుపాయాలను, చికిత్స పద్దతులను పాటిస్తూ అత్యాధునిక ఉపకరణాలతో కంటి ఆపరేషన్లు చేయడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఆసుపత్రి నలుమూలల సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. నెలకు సగటున 1200 వరకు కంటి ఆపరేషన్‌లు చేయడం, ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు చేయడం, గ్రామాల నుండి కాటరాక్ట్ ఆపరేషన్‌లు చేసుకోవాలనుకునే వ్యక్తులను తమ బస్సులో తీసుకుని వచ్చి, ఆపరేషన్ తరువాత తిరిగి తమ గ్రామాల్లోకి ఉచితంగా చేర్చడం లాంటి అమూల్య సేవలను ఎవ్వరూ చేయలేరని, ఒక్క రేకుర్తి ఆసుపత్రికే అది సాధ్యమైందని కొనియాడారు. కరీంనగర్ పోలీసు పక్షాన ఎలాంటి సహాయం చేయడానికైనా ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ ఆసుపత్రి సౌకర్యాలను చైర్మన్ పీడీజీ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ పీడీజీ చిదుర సురేష్, కార్యదర్శి ప్రకాష్ హోల్లా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ డా.మురళీధర్‌రావు, రెండవ ఉపగవర్నర్ సింహరాజు, కోదండరాములు, పెద్ది విద్యాసాగర్, మెతుకు సత్యం, బొడ్డ కృష్ణ, కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు చికిత్స నిమిత్తం హాజరైన రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# క్రీడల్లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**కరీంనగర్, ప్రభాతవార్త :**

సీఎం కప్ -2023 క్రీడా పోటీల్లో ప్రతిభను కనబరిచి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరును తీసుకురావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల ఆకాంక్షించారు. సోమవారం నగునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ సీఎం కప్ -2023 క్రీడా పోటీలను స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. జిల్లాలో సీఎం కప్ -2023 క్రీడా పోటీల కొరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, గ్రామస్థాయి నుండి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా 8 కబడ్డీ, 5 ఖోఖో, 8 వాలీబాల్ బృందాలతో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మయ్య, తహసిల్దార్ ణారాయణ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఎంఈవో మధుసూదన్‌చారి, డివైఎస్‌వో రాజమల్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రాష్ట్రంలో క్రీడల ప్రోత్సహానికి సీయం కప్



**కథలాపూర్, ప్రభాతవార్త**

జూన్ 2తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలోను ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్‌లు ప్రారంభించి, క్రీడాకారులకు కరచలనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కిరణ్‌రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్‌రెడ్డి, ఎంపీటసీ మల్యాల రమేష్, కొండ ఆంజనేయులు, బాదినేని రమేష్, జిల్లా లక్ష్మీరాజు, పులి శిరీషప్రసాద్, డైరెక్టర్ గంగు, ఎంపీడీఓ జనార్ధన్, ఎంఈఓ ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత, సంఘటితశక్తి చాటిచెప్పారు



**కరీంనగర్, ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి హిందూ ఏక్తా యాత్రలో పాలుపంచుకోవడానికి ఆశేష సంఖ్యలో తరలి వచ్చి యాత్రలో హిందువుల ఐక్యత సంఘటిత శక్తి చాటిచెప్పిన ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, హిందూ ఏక్తా యాత్ర కుహానా లౌకిక వాదులకు చెంపపెట్టు లాంటిదని బిజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేసినందుకు బిజేపీ జిల్లా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ సోమవారం సాయంత్రం కరీంనగర్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హిందువుల ఐక్యతను సంఘటితశక్తిని దెబ్బతీయడానికి అనేక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, ఇతర వర్గాల మతాల మెప్పుల కోసం కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను చులకన చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. హిందూ ధర్మాన్ని అవహేళన చేసే విధంగా వాఖ్యాలు చేస్తున్నారన్నారు. లోగడ తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ హిందూ గాళ్ళు బొందగాళ్ళు అని మాట్లాడిన తీరును సమాజం ఎప్పటికి మర్చిపోదన్నారు. హిందూ పండుగలకు అనేక ఆంక్షలు, నిబంధనలు విధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇతర మతాల పండుగలకు ఎంతో స్వేచ్ఛనిస్తుందని, ఇది పూర్తిగా హిందువుల పట్ల వివక్షత ప్రదర్శించడమేనని అన్నారు. హిందూ ధార్మిక సంస్థలను ఇబ్బందులు పెట్టడం, లవ్ జీహాద్ వంటి ఘటనలపై చూసి చూడనట్లుగా వ్యవరించడం, మత మార్పిడిల పట్ల ఉదాశీనత వైఖరి ప్రదర్శించడం వంటివి హిందూ సమాజానికి తీవ్ర ప్రమాదం, నష్టంగా మారే అవకాశం ఉందన్నారు. అందుకే హిందువుల ఐక్యత, సంఘటిత శక్తి చాటి చెప్పడానికి కోసమే బండిసంజయ్ ప్రతి ఏటా కరీంనగర్‌లో ఏక్తాయాత్ర చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్‌యాదవ్, సాయిని మల్లేశం, ఆఫీస్ సెక్రటరి మాదుగుల ప్రవీన్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అదికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్‌చంద్ర, జానపట్ల స్వామి, సిద్ధి సంపత్, బండ రమణారెడ్డి, ఎడమ సత్యనారాయణరెడ్డి, రాగి సత్యనారాయణ, నరహరి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం త్వరగా తూకం వేసి తరలించాలి

**రైతులను ఇబ్బందులు పెట్టవద్దు**

**అధికారులు కేంద్రాలను పరిశీలిస్తూ ఉండాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
వరిధాన్యం కేంద్రాలలో ధాన్యం తూకం వేసి త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వరిధాన్యం కొనుగోలు సరళని పరిశీలించి, త్వరితగతిన తూకం అయ్యే విధంగా చూస్తామని అన్నారు. లింగంపేటకు మంజూరైన బస్తి దవాఖాన కోసం స్థలం పరిశీలన చేసిన జగిత్యాల శాసన సభ్యులు వార్డులో ఎమ్మెల్యే కృషితో ఎంపి దామోదర్‌రావు నిధులతో మంజూరుచేసిన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ రూ.5 లక్షలు, సిసిరోడ్డుకి రూ.5 లక్షలు, మాదిగ సంఘం భవన నిర్మాణానికి రూ.3 లక్షలు నిధులు ప్రొసిడింగ్స్ కాపీలను ఆయా సంఘ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.పట్టణంలోని 2వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.20 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా రైతుల సౌకర్యార్థం కోసం లింగం పేట్‌లో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.10వ వార్డులో నెలకు రూ.6 లక్షలు,2వ వార్డులో రూ.6 లక్షల వరకు సంక్షేమ నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భారతి రాజయ్య, బద్దం లతజగన్, కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్,సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుమన్ రావు, శరత్‌రావు,చిరంజీవి,సిరికొండ శ్రీనివాస్,మహేష్,ధర్మయ్య,రమేష్, చిర్ర గంగాధర్, దేవేంధర్,వెంకటేష్,రాజేష్,నర్సయ్య,అజయ్, శంకర్,కిషన్,నరేష్, కౌన్సిలర్‌లు,పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలిసిన ఇండల్లోనే తెలివిగా చోరీ

నిందితుని అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పలు ఏరియాల్లో తెలిసిన ఇండ్లలోనే చోరీలకు పాల్పడుతున్న దొంగను పోలీసులు పట్టుకొని సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో అరెస్ట్ చూపారు. స్థానిక సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన ముజీబ్ అనే వ్యక్తి ఈ నెల 11న రహీంపుర ప్రాంతంలో ఎండి.రిజ్వాన్, ఎండి.ఇమ్రాన్ ఇండ్లలో చోరీలకు పాల్పడ్డాడు. కాగా రహీంపుర ఏరియాల్లోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా ఈ చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుని వద్ద నుండి రెండున్నర తులాల బంగారు అభరణాలు, 6తులాల వెండి అభరణాలతో పాటూ రూ. 5వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. రహీంపురతోనే పాటూ పట్టణంలోని హాజిపుర, ఆదర్శనగర్ ప్రాంతాల్లో సైతం పలు చోరీలు జరిపినట్లు తెలుస్తుందని పూరి్తస్థాయిలో విచారణ చేపట్టి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ రెండు కేసులతో పాటూ గతంలో ముజీబ్‌పై 6కేసులున్నాయన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులకు పట్టణ వాసులు సహకరించాలని, ప్రతి ఏరియాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ సమావేశంలో కోరుట్ల ఎస్సై




కెమెరాలతో అసాంఘీక కార్యక్రమాలు జరుగకుండా నివారించవచ్చన్నారు. ఈ సతీష్‌కుమార్, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుసోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రైతుల రాష్ట్రంగా మారుస్తున్నారని, ప్రభుత ్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార ్యక్రమంలో రైతు బందు అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఏసీఎస్ చైర్మెన్ ఎలిశెట్టి భూంరెడ్డి, నర్సారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని చిన్నతోటవాడ ప్రాంతానికి చెందిన జిల్లా రాజు (41) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. ఆయన వివరాల ప్రకారం పట్టణంలోని చిన ్నతోటవాడకు చెందిన రాజు ఆదర్శనగర్ ఏరియాల్లో బైక్ మెకానిక్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. కాగా పట్టణ శివారులోని కేరళ హైస్కూల్ సమీపంలో ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్య సుమలతతో పాటూ కూతురు ఉంది. రాజు మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.




## పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**మహిళలకు వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ**

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని దూలూర్, చింతకుంట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, 850మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులను వేములవాడ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు పంపిణీ చేశారు. ముందుగా ఎమె ్మల్యే రమేష్‌బాబు, జగిత్యాల జడ్పీ చైర్మెన్ దావ వసంతసురేష్, మార్కెఫెడ్ మాజీ చైర్మెన్‌లు మార్కెట్ కమిటీలో కాలనీలో ప్రారంభించారు. రైతు వేదికలో 850మహిళా సంఘాలకు రూ. 58లక్షల వడ్డీ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. దూలూర్ గ్రామంలో గుడేటి కాపు సంఘ భవనాన్ని ప్రారంభించారు. మండలంలోని చింతకుంట గ్రామంలో పలు రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పథకాల్లో, అభివృద్ధి తెలంగాణ ముందుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సీయం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, గ్రామాలు అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామాల్లో అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు అనే మందికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, మార్కెట కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎంజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలుతో పాటూ తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జనార్ధన్, ఎస్సై శ్వేతలతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి సిఎం కప్పు క్రీడలలో

**శిక్షణకై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి సిఎం కప్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో సోమవారం జగిత్యాల అర్బన్,రూరల్,మున్సిపల్ పరిధిలోని సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో క్రీడల ప్రోత్సాహానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని,క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,ఉల్లాసం కలుగుతుందని,క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు చాలా మంది చదువుల్లో సైతం రాణిస్తున్నారని అన్నారు.క్రీడా మైదానాలు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,క్రీడాకారులు వాకర్స్ కోసం స్టేడియంలో రెండు జిమ్‌లుఏర్పాటు చేశామని మైదానంలో పెవిలియన్ కోసం ఎంపి దామోదర్ రావు నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు అయ్యాయని రూ.5 లక్షల ప్రొసిడెంగ్స్ చూపించిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఎంపిపిలు ములాసపు లక్ష్మి,పాలేపు రాజేంద్ర ప్రసాద్,జెడ్పిటిసి మహేష్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,రైతు బంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు,జిల్లా కౌన్సిలర్ ఫోరం పంబాల రామ్‌కుమార్,సర్పంచుల ఫోరం చెరుకు జాన్,ఎంపిటిసిల ఫోరం మహేష్, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, ఎంపివోలు,అధికారులు,సర్పంచులు,ఎంపిటిసిలు,పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని టీపీసీసీ సభ్యులు గంట రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే ప్రకటించాలని పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులతో, నిరుద్యోగులతో ప్రజాహిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రుణమాణి,నిరుద్యోగి భృతి అందించాలని రైతులతో,నిరుద్యోగులతో దరఖాస్తులు స్వీకరించి ముఖ్యమంత్రి కేసీఆర్ పంపన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరిస్తామని వారు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి



ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన వాటి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు సి,.సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీ లను ఎందుకు నెరవేర్చలేకపోయారో ఆకారణం చెప్పి ప్రజలను క్షమించమని అడగాలన్నారు. లేదంటే ప్రజాహిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెప్పి ప్రజలను క్షమించమని అడగాలన్నారు. లేదంటే ప్రజాహిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రామ్మూర్తి, నాగరాజు,సల్పాల ప్రశాంత్,తాత సాయి కిరణ్‌యాదవ్,పెంట రవి,మహేష్,తదితరులు ఉన్నారు.

## జిల్లా రైతుబంధు సమితి సభ్యులుగా శంకరయ్య నియామకం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బిబిరాజ్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి శంకరయ్య జిల్లా రైతుబంధు సమితి సభ్యులు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపి నియమిత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల ప్రభాకర్ కుమారుడు చెవుల రంజిత్ ప్రమాదవశాత్తు వరికోత మిషన్‌లో పడి ఆదివారం రోజున మరణించగా వారి కుటుంబాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు.వీరి వెంట గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమా సంతోష్,సర్పంచులు రేవెళ్ల సత్యనారాయణగౌడ్,పురంశెట్టి వెంకటేష్,పద్మ తదితరులు ఉన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత శిక్షణ కొరకు అర్హులైన బిసి,ఎస్సీ,ఎస్టీలకు చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన యువతి యువకుల నుండి ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్స్ చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది 2023 మే 25 రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు సంప్రదించవలసిన సంబందిత వెబ్‌సైట్‌నందు ధరఖాస్తు చేసుకోవాలి.కావలసిన ధృవపత్రాలు 1.కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలి.2. గురుకులం పరీక్షకు సంబంధించి నియమాలకు అనుగుణంగా అభ్యర్థుల విద్యార్హతలు ఉండాలి.3. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న అభ్యర్థులు,ఏదైన ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణకు అర్హులు కారు.4. గురుకులం ఉచిత శిక్షణ కరీంనగర్ నందు నిర్వహించబడునని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 0878-2268686 లేదా బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

సోమవారం జరగనున్న ఎలిగేడు మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి ఒక్కరే హాజరవడంతో కోరము లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి తెలిపారు.

## ధర్మపురిలో బంద్ ప్రశాంతం

**ధర్మపురి,ప్రభాతవార్త :**



కొద్దిరోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బస్సు సంఘటనలో జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయగా,ఎస్సైకి మద్దతుగా ధర్మపురిలో సోమవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది.స్థానిక బజరంగ్‌దళ్ ,విశ్వహిందూ పరిషత్,హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించగా స్థానిక వ్యాపార సంస్థలు హోటళ్లు,కిరాణాషాపులు ఇతర వాణిజ్య సంస్థల నిర్వాహకులు తమ షాప్‌లను బంద్‌చేశారు.వాణిజ్య సంస్థలన్ని మూసివేయడంలో రోడ్లన్ని నిర్మానుషంగా కనిపించాయి.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్,బజరంగ్‌దళ్ నాయకులు మాట్లాడుతూ బస్సు సంఘటనలో నిజనిజాలు తెలుసుకోకుండా,ఎలాంటి విచారణ జరపకుండా ఎస్సైని సస్పెండ్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గానికే మద్దతు తెలుపుతూ,హిందువుల పట్ల చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు.ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలని,సస్పెండ్ చేసిన ఎస్సైని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొప్పుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం కేంద్రానికి చెందిన ఎలుక శంకర్ కుమారుడు అనిల్‌యాదవ్ రిసెప్షన్ కు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ధూలికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు,మాజీ సర్పంచ్ పరుశరాములుగౌడ్,గుడుగుల మహేందర్, శరత్‌రెడ్డి,ఎలిగేడు సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుకలు ఉన్నారు.

## వరి కొనుగోళ్ల విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించాలి

**ధర్మపురి,ప్రభాతవార్త :**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని విక్రయించే విషయంలో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వరి కొనుగోళ్ల విషయంలో రైతుల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.రైతుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు పండించిన వరిధాన్యం విక్రయించగా వరిపంట కోసం పెట్టిన పెట్టుబడులు సైతం లభించడం లేదని అన్నారు.మరిన్ని విక్రయించడానికి కొనుగోలు సెంటర్‌కి తరలిస్తుండగా కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తేమపేరుతో కోతలు విధిస్తున్నారని పేర్కొన్నారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించి రైతుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 40 కిలోల బియ్యం అందజేత

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



సోమవారం రోజున జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఇరు గురాల రాజమ్మ మరణించగా, ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్,జూలపల్లి జెడ్పిటిసి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ కి విషయం తెలుపగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపించగా కేసీఆర్ సేవాదలం నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్,మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రాములు,ముదిరాజ్ సంఘం డైరెక్టర్ జెట్టి రాజయ్య,తౌవ్వ కనకయ్య, బొల్లపల్లి అంతయ్య, అసంపల్లి లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# 'చిట్టి' డబ్బులు కట్టడం లేదని యువకుడి హత్య

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

ఎత్తుకున్న చిట్టి డబ్బులను కట్టడం లేదని మెట్‌పల్లి మండలం శివారులోని పెద్దగుండు సమీపంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కథలాపూర్ మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన కాసోజు సంతోష్(27)అను యువకుడు హత్యకు గురికాగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలంకు సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై శ్యామ్‌రాజ్‌లు పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాసోజు సంతోష్ గ్రామంలో కొందరి వద్ద చిట్టిలను



ఎత్తుకోగా చిట్టిదారులకు సంతోష్‌కు జమానాత్‌గా గ్రామానికి చెందిన బోయిన్ రాజేశ్వర్ ఉన్నాడు. ఎత్తుకున్న చిట్టి డబ్బులను సంతోష్ కట్టకుండ చిట్టిదారులను ఇబ్బందులకు గురి చేయగా వారు జమానాత్‌గా ఉన్న రాజేశ్వర్‌ను అడిగారు. దీంతో సంతోష్‌ను రాజేశ్వర్ పలుమార్లు అడగగా వాయిదాలు పెట్టుకుంటూ తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. సోమవారం గ్రామంలో చిట్టి డబ్బులు కట్టాలని సంతోష్‌ను రాజేశ్వర్ నిల దీయగా ఇద్దరం కూర్చోని మాట్లా డుకుం దామని పెద్దగుండు సమీపంలోకి వచ్చారు. మద్యం సేవిస్తూ డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగగా కోపద్రికుడైన బోయిని రాజేశ్వర్ కాసోజు సంతోష్‌ను తలపై కర్రతో దాడి చేశాడు. తలకు తీవ్ర గాయమైన సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సంతోష్ తండ్రి కాసోజు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవడానికి సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలనే ఆదేశంతో ఇట్టి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు, కార్యదర్శులు నల్ల తిరుపతిరెడ్డి, గడ్డం రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పాసైన, గంభీరావుపేట, ముస్తాబాద్ మరియు మాచారెడ్డి మండలాల గ్రామాలకు చెందిన విద్యార్థులు దోస్త్ ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందాలని, మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. దోస్త్ అడ్మిషన్ల కొరకై లక్ష్మి9959356947, కవిత 9492556586, లావణ్య 9603627304 మొబైల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యువ జన క్రీడలశాఖ ఆధ్వ ర్యంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో ఆసక్తి ఉన క్రీడాకారులు పాల్గొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి తెలియపరచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. సీఎం కప్ పోటీలు మూడు రోజులు కొనసాగుతాయని ఇట్టి పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపిడివో శంకర్, ఎంపివో సుధాకర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం మహేష్, ఎంపిటిసి చెప్యాల రవళిక తదితరులు పాల్గొన్నారు.

**నేడు చందుర్తిలో ప్రారంభం...**

సీఎం కప్ మండల స్థాయి క్రీడలను చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభిస్తున్నట్లు ఎంపిడివో రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు ఎంపీపీ వంగ కరుణలు సోమవారం ప్రారంభించారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు వంగ సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, నాగారపు దేవేందర్‌లతో పాటు అధ్యాపక బృందం క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోనోవేషన్ కమిటీ సభ్యులుగా జనార్దన్

**చందుర్తి, ప్రభాతవార్త :**



అగ్రహారం ఆంజనేయస్వామి దేవస్థానం రోనోవేషన్ కమిటీ సభ్యులుగా చందుర్తి మండలం ఎన్గల్ మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్దన్ ఎన్నికయ్యారు. జనార్దన్ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు సర్పంచి లింగంపల్లి సత్తయ్య, ఎంపిటిసి కవిత ప్రసాద్, ఉపసర్పంచ్ మంజుల మనోహర్, టిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు ముద్రకోల వెంకటేశం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం ధూలికట్ట గ్రామానికి చెందిన గోండు రాములు గుండెపోటుతో మరణించడంతో నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సాయం అందించాలని తన సహచరులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మన్‌ను కోరగా వెంటనే స్పందించి మృతి చెందిన కుటుంబానికి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దూలికట్ట సర్పంచ్ గొల్లే భూమేష్,మాజీ జడ్పీటిసి పడాల పరశురాములుగౌడ్, కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు,మండల ప్రధాన కార్యదర్శి రాయనవేని శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు మెరుగు రాజు, జిల్లా నాయకులు ముత్యం దేవయ్య,మేచినేని శ్రీనివాస్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**




గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సోమవారం సన్మానించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పి.లహరిక 974 మార్కులతో ప్రథమ స్థానంలో, కె.రితీష్‌రెడ్డి 959 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఎం.సింధూ 951 మార్కులతో తృతీయ స్థానంలో, బైపీసీలో ఎం.కావేరి 885 మార్కులతో ప్రథమ స్థానంలో, బి.అంజలి 836 మార్కులతో ద్వితీయ స్థానంలో బి.శివాని 834 మార్కులతో తృతీయ స్థానంలో సీఈసీలో ఎ.కీర్తన 850 మార్కులతో ప్రథమస్థానంలో , డి.శ్రావణి 851 మార్కులతో ద్వితీయ స్థానంలో ఎం.అక్షయ 843 మార్కులతో తృతీయ స్థానంలో నిలవడంతో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎస్ఎంసి చైర్మన్ అబ్దుల్ రహీం విద్యార్థులకు మెమోంటోలు అందజేసి సన్మానించారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బొంది రమేష్‌లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అత్యధిక మార్కులు రావడానికి కృషిచేసిన కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందానికి జడ్పీటీసీ విద్యాకమిటీ చైర్మన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ కేజీ టు పీజీ క్యాంపస్ ప్రాంగణంలో సోమ వారం రాత్రి రోడ్డు భద్రత ట్రాఫిక్ నియ మాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మీకోసం కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పర్శరాం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే అందరూ క్షేమంగా తమ గమ్యాలను చేరుకుంటారని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉన్నందున ఎట్టి పరిస్థితిల్లో వాహనం చిన్న పిల్లలకు ఇవ్వడం చేయకూడదని, త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ వెహికిల్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడపడం, రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం లాంటివి చేయకూడదని, హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని మరియు సీట్ బెల్టు ధరించి వాహనం నడపాలని తెలిపారు. జరుగుతున్న ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు అందుతో యువత బలవుతున్నారని దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత ప్రమాదాలకు లోనవడం బాధాకరమన్నారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించినచో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పర్శరాం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

### సిఎం కప్ - 2023 క్రీడా పోటీలను ప్రారంభోత్సవంలో విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిఎం కప్ - 2023 క్రీడలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడి ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సిఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడివో శ్రీనివాస్, వీణవంక ఉప సర్పంచ్ ఒరెం భానుచందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భక్తుల విరాళాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి పూలవేన లింగయ్య కుమారులు సతీష్ రాజకుమార్ రూ. 15016 విరాళం అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొజ్జం తిరుపతి రెడ్డి, కనవేన రాయమల్లు, ఇటుకల రవీందర్, ఉమ్మడి రవి, గుర్రపు సంపత్ రెడ్డి, పోతరాజు కుమారస్వామి, పర్లపల్లి కొమురయ్య, పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఓదెల జడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో సోమవారం సిఎం కప్ - 2023 పోటీలను ఎంపిపి కునారపు రేణుకాదేవి ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... క్రీడలు శారీరకంగా ధృడంగా ఉండటానికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో గెలవటానికి ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్ మోహన్ రెడ్డి, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎమ్ఈవో అరెపల్లి రాజయ్య, ఎంపివో వాజిద్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆర్ఐ బి. రాజేందర్, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, టి. ప్రణయ్, జె. విష్ణు, బి. కుమార్, స్వరూప, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఔత్సాహికులు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టిఎస్ఐపాస్ ద్వారా దరఖాస్తులను చేసుకున్న పరిశ్రమల యొక్క వివరాలను అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో అనుమతులు ఇవ్వాలని,పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగులకు,స్థానికులకు ఉపాధి అవకాశాలను లభిస్తాయని అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు సకాలంలో పరిశ్రమలకు అనుమతి మంజూరు చేసినందుకు అధికారులను అభినందించారు. టీప్రైడ్‌లో భాగంగా రవాణా వాహనాల కొనుగోలకు 19 మందిఎస్సి అభ్యర్థులు 63 లక్షల 33వేల రుపాయలు, 11 ఎస్టి అభ్యర్థులకు 38లక్షల 58 వేల రుపాయలను మంజూరు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ,జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్, ఐటిఎం మల్లికార్జున్ ఆర్డీవో కొండల్ రావు,టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పై బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే రెండవ శనివారం సెలవుల రోజైనా సరే ఆఫీసుకు రాకుండా ఆఫీసులో అందుబాటులో లేకుండా అతని మున్సిపల్ సిబ్బందిచే శనివారం రాత్రి 7 గంటలకు తీయించడం తీయించడం జరిగిందన్నారు. ఫ్లెక్సీ విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం కొరకు 20 సార్లు ఫోన్ చేసిన ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని అన్నారు. మేనేజర్ చేసిన నాకు తెలియదు అని అన్నారు. ప్రజలకు సేవ చేసే అధికారి ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని అన్నారు.కమిషనర్ పై చర్య తీసుకోవాలని అన్నారు.

## ప్రజావాణి అర్జిలకు అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వినతులు,ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 15 ఫిర్యాదులను కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రుల పై చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి సోమవారం జమ్మికుంటలోని విజయసాయి హస్పటల్‌లో ఆకస్మిక తనిఖీ చేసి ప్రి కాన్సెప్షన్, ప్రి నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకంగా చేస్తున్నారని అలాగే నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు నిర్వహిస్తున్నారని జమ్మికుంట మండల మెజిస్ట్రేట్ తహశీల్దార్ బండి రాజేశ్వరి సమక్షంలో హస్పటల్‌లోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ ను సీజ్ చేశారు. అలాగే మిగతా ప్రైవేటు హస్పటల్‌లో రిజిస్ట్రేషన్ లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, పట్టణ సిఐ రమేష్, డాక్టర్ వినీత, పిఓఎంసిహెచ్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని మహాత్మనగర్ గ్రామపంచాయతీ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదినం సందర్భంగా మానకొండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది. అనంతరం రక్తహీనతతో బాధపడుతున్న వారికి సహాయంగా ఆయుష్ బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపిపి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని మహాత్మనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శిశుమందిర్ పాఠశాల ఆవరణలో సోమవారం తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ అధ్యక్షతన సిఎం కప్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... క్రీడలు శారీరకంగా ధృడంగా ఉండటానికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో గెలవటానికి ప్రయత్నం చేయాలని అన్నారు. నేటి నుండి మూడు రోజుల ఈ పోటీలు జరుగుతాయని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి 74 వ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు గొడుగుల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 74వ జయంతి సందర్భంగా సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని నారాయణపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆయన అభిమానులు గొడుగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలిగేడు మాజీ ఎంపిటిసి కరివేద సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన ఘనత గిట్ల ముకుందరెడ్డికే దక్కుతుందని అన్నారు. ఆయన చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా సబ్‌స్టేషన్లు,సిసి రోడ్లు,మినీ కలెక్టరేట్‌లు ఆయన హయాంలోనే





ప్రారంభించబడ్డాయని ఆయన లేని లోటు స్పష్టంగా కనబడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో గీట్ల అభిమానులు తాటిపల్లి సతీష్‌బాబు,కాసర్ల రాజురెడ్డి, లచ్చయ్య, రామస్వామి,గాదే అంజిరెడ్డి, చింతరెడ్డి, దామోదర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి సీఎం కప్ 2023 క్రీడాపోటీలకు ఎండ ఎఫెక్ట్

**తొలిరోజున క్రీడాకారులు లేక వెల వెల బోయిన మైదానం**

**అధికారులు ఏర్పాట్లు చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది**

చిగురుమామిడి, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కప్ టోర్నమెంట్ 2023 మండలస్థాయి క్రీడాపోటీలు చిగురుమామిడి మండల కేంద్రంలో క్రీడాకారులు లేక వెల వెలబోయింది. సోమవారం రోజున ప్రారంభం కావల్సిన సీఎం కప్ క్రీడా పోటీలకు ఎండ ఎఫెక్ట్‌తో తొలి రోజు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు మాత్రమే హాజరైనారు. క్రీడల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికి ఆశించిన స్థాయిలో తొలి రోజు క్రీడాకారులు హాజరు కాలేకపోవడంతో ఫలితం లేకుండా పోయింది. మూడు రోజుల



పాటు జరగాల్సిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో మండలంలోని 17గ్రామాలకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ముఖ్య అతిథులు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నథానియల్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ఏపీఎం మట్టెల సంపత్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజా మొయినొద్దిన్, సర్పంచ్‌లు సన్నీల్ల వెంకటేష్, శ్రీమూర్తి రమేష్, బోయిని శ్రీనివాస్, వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీలను ప్రారంభించిన కౌశిక్‌రెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండల కేంద్రంలో చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీలను ప్రభుత్వవిఫ్ ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చీఫ్ మినిష్టర్ కప్



పోటీలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రన్నింగ్ 200మీ, 400మీ మరియు కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. ఇవి నేటితో ప్రారంభమై 17న ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్‌పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి పావని వెంకటేష్, తహసీల్దార్ టి.మాధవి, ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# మొలకెత్తిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**- కలెక్టరేట్ ఎదురుగా**

**కాంగ్రెస్ నిరసన, వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదురుగా నిరసన చేపట్టి, కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుంచి రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు సమయంలో ఎలాంటి కోతలు లేకుండా చూడాలని, సెంటర్లలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయాలని, మొక్క జొన్న రైతులకు సరైన ధర చెల్లించాలని, గన్ని సంచులు రైతులకు అందించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేష్, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, సింగల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, గోటుకారి కిషన్ జీ, మంథని సత్యం, ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, అజీం ఖాన్, బండారి ప్రసాద్,న మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, నాగుల రాజయ్య, మంథని మున్సిపల్ కౌన్సెలర్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మార్వాక నిహారిక తదితరులున్నారు.

# బీరన్న గుడికి మైక్ సెట్ వితరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం సూల్తాన్‌పూర్ గ్రామంలోని బీరన్న దేవాలయానికి వేగోళం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సదయ్యగౌడ్ మైక్ సెట్‌ను అందించారు. అడిగిన వెంటనే మైక్ సెట్‌ను అందించిన సదయ్యగౌడ్‌కు కూర్మ యాదవులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని క్రీడ రంగంలో రాణిస్తే వారికి ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగాణంలో సిఎం కప్పు మండలస్థాయి సిఎం కప్పు క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం హైద్రాబాద్‌లో 100 ఎకరాల పైన స్థలంలో క్రీడా పాఠశాలను నిర్వహిస్తుందని పల్లె పల్లెల్లో ప్రకృతి వనాలను ఏర్పాటు చేసిన మాదిరిగానే క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందనిఅన్నారు. ఈ క్రీడా పోటీలను అందరూ వినియోగించుకుని రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మండల తహసీల్దార్ అంబటి రజిత, మున్సిపల్ కమీషనర్ శాంతి కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అద్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు వెల్మ నాగిరెడ్డి, లింగంపల్లి లావణ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, నాయకులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ షఫిక్ రహ్మాన్‌పాషా, మచ్చ రమేష్, గాండ్ల లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల లచ్చయ్య, గొల్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:

క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వం పాఠశాల ఆవరణలో సిఎం కప్ క్రీడలు ప్రారంభించి సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా ముఖ్యమంత్రి క్రీడాలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అద్యక్షులు శ్రీరాం మధుకర్, గంగాధర సర్పంచ్ మడ్లపల్లిగంగాధర్, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు అట్ల రాజిరెడ్డి, నాయకులు పంజాల ఆంజనేయులు, ఎంపిడిఒ మల్హోత్ర, మండల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో సర్పంచ్ కుమారుడు

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ సర్పంచ్ అయిన పంజాల లక్ష్మి కుమారుడు పంజాల అంజనేయులు సమాజ సేవలో భాగస్వామ్యం అవుతున్నాడు. గ్రామానికి చెందిన ఎవరు చనిపోయిన కూడా తనవంతు సహాయంగా యాబై కిలోల బియ్యాన్ని ఇస్తున్నాడు. సోమవారం మృతుడు పంజాల మల్లయ్య గౌడ్ కుటుంబానికి యాబై కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరునికి అందించాలి

### అంబేద్కర్ విగ్రహ చౌరస్తా వద్ద రాస్తారోకో



పెద్దపల్లి, ప్రభాతవార్త.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశంలోని ప్రతీ పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహ చౌరస్తా వద్ద ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహరాజ్, జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహరాజ్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆదేశాల మేరకు గతంలో 15 రోజుల క్రితం కలెక్టర్, తహశీల్దార్లకు వినతి పత్రాన్ని సమర్పించామని, అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రాస్తారోకోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరునికి ఉచితంగా అందజేయాలని, లేకపోతే విడతల వారీగా తమ ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఆవునూరి సతీష్ మహరాజ్, క్యాదాసరి రమేష్ మహరాజ్, యాదవ రాజు మహరాజ్, జిల్లా ట్రెజరర్ కలువల అనిల్ మహరాజ్, ఖండే రవీందర్ మహరాజ్, మాతంగి తిరుపతి మహరాజ్, ఎద్దుల గోపాల్ మహరాజ్, గొట్టె రాజమౌళి మహరాజ్, గొడిశెల సతీష్ మహరాజ్, మారుపాక దేవదాస్ మహరాజ్ తదితరులున్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన డయల్ 100 కాల్, బ్లూకోట్ సిబ్బంది

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలానికి చెందిన క్రాంతి కుమార్ అనే యువకుడు ఆన్‌లైన్ బిజినెస్‌లో అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి మోసపోయి, బ్రతుకుపై విరక్తి చెంది ముస్తాబాద్ నుంచి మద్దికుంట వెళ్లే రహదారిలో ఆత్మహత్యకు యత్నిస్తున్నాడని డయల్ 100కు కాల్ రాగానే తక్షణమే బ్లూకోట్ సిబ్బంది స్పందించారు. బ్లూకోట్ సిబ్బంది కానిస్టేబుల్ ఖాసీం, హోంగార్డు రాజులు సంఘటన స్థలానికి చేరుకొనే సరికే క్రాంతి కొంత పురుగుల మందు తాగి ఆటోలో పడి ఉన్నాడని గమనించి, వెంటనే అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. యువకుని ప్రాణాలను కాపాడి ఆసుపత్రిలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తక్షణమే స్పందించి, యువకుడి ప్రాణాలను కాపాడిన బ్లూకోట్ సిబ్బంది ఖాసీం, రాజులను పోలీసు ఉన్నతాధికారులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సిఐ ఉపేందర్ అభినందించారు.



## తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

### మొక్కజొన్న రైతులకు సరైన మద్దతుధర చెల్లించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి



మంథని - ప్రభాతవార్త

ఆకాల వర్షంతో తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేస్తూ గన్ని సంచులను రైతులకు అందించి, మొక్కజొన్నరైతులకు మద్దతుదర ప్రకటించాలని కోరుతూ జిల్లా రైతుల పక్షాన కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు జిల్లావ్యాప్తంగా రైతుల వరిధాన్యం పూర్తిగా తడిసిపోయిందని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మొలకెత్తిపోయిందన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల ధాన్యాన్ని కాంటాలు పెట్టి కొనుగోలు చేయాలన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైన ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగుపేరుతో దోపిడి చేస్తున్న ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవటం లేదన్నారు. ఇంకా మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయటం లేదని అన్నారు. ఇప్పటికైన వెంటనే ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా ఆదుకొని వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, తెలంగాణ కాంగ్రెస్‌కిసాన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సూచనల మేరకు జిల్లాకేంద్రంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించటం జరుగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రి రమ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, భండారి ప్రసాద్, అయిలి ప్రసాద్, గోటికార్ కిషన్, ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, నాగుల రాజయ్య, దొరగొర్ల శ్రీనివాస్, మార్కాక నిహారిక, తోకల మల్లేశ్, చిదురాల దామోదర్‌రెడ్డి, సోషల్‌మిడియా ఇంఛార్జీ పెండ్యాల రాజుతో పాటు జిల్లాలోని రైతులు, కాంగ్రెస్‌నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు

### కాకర్లపల్లి గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజచేసి జడ్పీ చైర్మన్

మంథని రూరల్ - ప్రభాతవార్త

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు తాము ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్నామని పరిపాలన సౌలభ్యాలకోసం పక్కాభవనాలు ఎంతగానో దోహదపడుతాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో ఉపాధిహామి పథకం ద్వార రూ.20లక్షలతో నిర్మించే గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయితీలతో పరిపాలన సౌలభ్యం సులువుగా ఉంటుందని భావించిన ముఖ్యమంత్రి చిన్నచిన్న గ్రామపంచాయితీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పల్లెప్రగతి ద్వార అనేక గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందాయని ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాల కోసం ప్రభుత్వం అన్నివిధాలుగా నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందుతుందని అందుకోసం బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో పాటు ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

### మద్దతు తెలిపిన వివిధ పార్టీలు, జర్నలిస్టుల నాయకులు




పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇండ్ల స్థలాలు అందించాలనే డిమాండ్‌తో సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వివిధ జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒల్లాల జగన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్‌లు మాట్లాడుతూ సమాజ హితమే లక్ష్యంగా పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు అందిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పలు మార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారని తెలిపారు. కానీ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఇంటి స్థలాల కేటాయింపు జరగడం లేదని అన్నారు. అనేక ఏళ్ల నుంచి జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూఅద్దె కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటి స్థలాల విషయమై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు కూడా పలు మార్లు వినతి పత్రాలు అందించామని అన్నారు.

### జర్నలిస్టుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసే ప్రతీ ఒక్కరికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింత కింది చంద్రమ గౌళి, నారాయణదాసు అశోక్‌లు అన్నారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ తరుపున సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం చేయడం అభినందనీయమని అన్నారు. సంఘాలకు అతీతంగా జర్నలిస్టులంతా సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ, తెలంగాణ డిఎస్పి పార్టీ జిల్లా కన్వీనర్ గణేష్, జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య, బిఎస్పి పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి ఎం.చంద్రశేఖర్, కోశాధికారి ఎండి.రియాజ్, బొంకూరి అన్వేష్‌లు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఫణి సుదర్శన్, ఉపాధ్యక్షులు బోయిని వినోద్, తిరుపతి రెడ్డి, సాబీర్ పాషా, వీరేశం, సుంక శ్రీధర్, రవి, రమేష్, గోపి క్రిష్ణ, చంద్రమౌళి, సతీష్, దేవేందర్, సుమన్, పరమేష్, తిరుపతి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రీడాకారులకు ప్రోత్సాహం

### జడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలోనే క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం దొరుకుతుందని విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ఆయన ముఖ్యమంత్రి కప్ 2023 క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించకపోవటంతో యువకులకు క్రీడలపట్ల ఆసక్తి తగ్గిందన్నారు. గ్రామీణస్థాయి క్రీడాకారులను వెలికితీయుటానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా తాను క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్,తో పాటు క్రీడాకారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## రెండు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం ఇసుక వాహనం ఢీకొని మృతిచెందిన గట్టు బాల్‌రెడ్డి కుటుంబ సభునయలను కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున బాల్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, సిరిసిల్ల దేవయ్య, ఎల్లారెడ్డి, గోపాల్, లింగారెడ్డి, మునిగెల రాజు, భరత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### సెస్ మాజీ చైర్మన్ కుటుంబానికి పరామర్శ....

సిరిసిల్ల పట్టణంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, సెస్ మాజీ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి అకాల మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సిరిసిల్ల టౌన్ క్లబ్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ చొప్పదండి ప్రకాష్, సంజీవరెడ్డి, తిరుపతి, మునిగల రాజు, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ పొన్నం

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన బుర్ర నారాయణ ఇటీవల మృతిచెందాడు. సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాలనిసాగర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు రావుల చిన్న రవి, గ్రామ ఎంపీటీసీ, ఎస్సీసెల్ కన్వీనర్ చలగంటి సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు మాసం రామకృష్ణ, ములకల దేవదాస్, ములకల భూమయ్య, కోడూరి శ్రీనివాస్‌గౌడ్, కాట శంకర్‌గౌడ్, బుర్ర చిన్న వీరయ్య, రాజువీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉండి కీలక పాత్ర పోషించారని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రతిక్షణం పాటుపడుతున్నారని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను కొండపల్కల, పచ్చునూర్, వెల్ది, గంగిపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ పృథ్వీరాజ్, నల్ల గోవిందరెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ల సతీష్, నెల్లి శంకర్, నెల్లి మురళి, పిట్టల మధు, శ్యాంసోన్, రామంచ గోపాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి , బొంగోని రేణుక, బొలం శ్రీనివాస్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రుద్రారం శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, పడాల సతీష్, దండబోయిన శేఖర్ మండల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడాచైర్మన్ జివి రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీలను నేటినుండి ఈనెల 17వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు క్రీడపోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రామంచ గోపాల్‌రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు పిట్టల కవితమధు, ఆకుల నర్సింగరావు, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండుబోయిన శేఖర్, శాతరాజు యాదగిరి నెల్లి శంకర్, తాహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా

**- ఇతర జిల్లాలకు తరలింపు**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామం నుండి ట్రాక్టర్ ద్వారా సుమారు 20 లక్షల రూపాయల టేకు కలపను ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నారు. గత కొంతకాలంగా ఫారెస్ట్ నుండి చుట్టుపక్కల గ్రామాల సరిహద్దుల నుండి అక్రమంగా టేకు చెట్లను నరికి వేస్తూ ఇతర జిల్లాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కలప దొంగలు. ఇంత జరుగుతున్నా ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. వీరికి స్థానిక అధికార పార్టీ నాయకులు సహకరిస్తున్నట్లు కలప తరలిస్తున్న వ్యక్తులు చెప్పడం గమనార్హం. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అమాయకులపై కేసులా...

**- వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటి**

గంభీరావుపేట, ప్రభాతవార్త : అమాయకులపై కేసులు ఎలా పెడతారని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటి అన్నారు. గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీకి చెందిన 8 మందిపై చెట్లు నరికారన్న ఆరోపణపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేయడంపై సోమవారం తీవ్రంగా స్పందించారు. గోరంటాల గజసింగవరం సరిహద్దులోని అటవీ ప్రాంతంలో చెట్లు నరికారంటూ అమాయకులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చెట్లు నరికినట్లు ఆధారాలు చూపెట్టి ఆ తదుపరి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిరాధారమైన ఆధారాలతో రాజేశ్వరరావు నగర్ కాలనీవాసులపై కేసులు నమోదు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఫారెస్ట్ అధికారులు నమోదు చేసిన కేసులపై పున పరిశీలించాలని కోరారు.

## క్యాన్సర్ బాధితులకు వైద్య పరీక్షలు



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం సనుగుల గ్రామంలో పైలెట్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో వైద్య బృందం సోమవారం క్యాన్సర్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ స్వరూప వైద్య పరీక్షలు నిర్వహించి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి లింగంపల్లి కరుణాకర్, పాల్గొన్నారు.

## డైమండ్ జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన సుడా చైర్మన్ జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త : సదాశివపల్లి గ్రామానికి మహ్మద్‌షేక్‌మీరా మండల కేంద్రంలో నూతనంగా డైమండ్ జిమ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నూతన డైమండ్ జిమ్ సెంటర్‌ను కరీంనగర్ సుడాచైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జివిఆర్ మాట్లాడుతూ యువత ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతిఒక్కరు జిమ్ వ్యాయామం, క్రీడల వంటివి అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రామంచ గోపాల్‌రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నామాల శ్రీనివాస్, కముటం సంపత్, చుక్కరెడ్డి, చుక్కయ్య, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్ పాల్గొన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మిక సంఘం నాయకుడు అంబటి నరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మిక సంఘం నాయకుడు అంబటి నరేష్ డిమాండ్ చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు మెరుగైన వేతనాలు ఇవ్వాలని కేంద్ర కార్మిక శాఖ అధికారికి కార్మికుల పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగార యాజమాన్యం కార్మికులను శ్రమదోపిడీ చేస్తుందని, ఇది అన్యాయమని ప్రశ్నించిన వారికి గేట్ పాసులు తొలగించి, ఉద్యోగాలకు రాకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన వారిని నిర్దాక్షిణ్యంగా విధుల నుంచి తొలగించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. వెట్టి చాకిరి చేయించుకొని పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. వినతి అందించిన వారిలో నాయకులు లింగాల సారయ్య, బత్తుల రాములు, కాశవేణ రాజయ్య, బోయిని నాగరాజు, దాతు వెంకటేష్, నిమ్మల రవి కుమార్, కొండపర్తి శ్రీనివాస్, బండి అశోక్, సార్ల ఉదయ్ కిరణ్, కోళ్ల చరణ్ గౌడ్, అరికల తిరుపతి, జక్కుల సతీష్ తదితరులున్నారు.

# చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను మండల ప్రజాప్రతినిధులు ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల రావులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకే తెలంగాణ క్రీడా ప్రాంగణాలను గ్రామ గ్రామాన ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, గ్రామాల్లోని క్రీడాకారులను మట్టిలోని మాణిక్యాలను గుర్తించడానికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇప్పుడు ఏర్పాటు చేసిన పోటీల్లో మండలంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు శాదుల్ హుస్సేన్, మండల అధికారులు ఎంపిడిఓ రమాదేవి, పీఈటీలు పాల్గొన్నారు.

# రామగుండంలో అమలుకు నోచుకోని తగ్గిన మద్యం ధరలు

## - సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రభుత్వం ఒకవైపు మద్యం ధరలు తగ్గించిన రామగుండంలో మాత్రం ఇంకా ఆ ధరలు అమలుకు నోచుకోవడం లేదని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాత స్టాకు ఉన్నంత వరకు బాటిల్‌పై ఉన్న ధరల లేబుల్ ప్రకారమే అమ్మకాలు చేస్తామని మద్యం వ్యాపారులు బాజాప్తా చెబుతున్నారని, మద్యం వ్యాపారులకు గోదావరిఖని ఎక్సైజ్ శాఖ అధికారులు వంత పాడుతున్నారా ఆయన ప్రశ్నించారు. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని విధంగా ఇక్కడి మద్యం వ్యాపారులు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించినప్పటికీని మద్యం షాపుల్లో పాత ధరకే అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మద్యం ధరలు తగ్గించినా ప్రభుత్వం మద్యం అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంపైనే ఆధార పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచితే మాత్రం పాత స్టాక్ లేదు కొత్త స్టాక్ కొత్త రేట్లు అని రాత్రికి రాత్రే కొత్త రేట్లు అమలు చేస్తారని, మద్యం వ్యాపారులు, ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కై ఇక్కడి ప్రజలను దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మద్యం ధరలు తగ్గించి పాత రేట్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# సూరజ్ మండల్‌తో నేడు ఆర్‌సిఓఎ క్లబ్‌లో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిసిల కోసం ప్రాణాలను, జీవితాన్ని త్యాగం చేసిన బిపి మండల్ మనువడు సూరజ్ మండల్ మంగళ వారం గోదావరిఖనికి వస్తున్న సందర్భంగా సింగరేణి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రమేష్ గౌడ్ తెలిపారు. మంథనిలో బిసిల ఆరాధ్యదైవం బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణకు వస్తున్న బిపి మండల్ మనువడు సూరజ్ మండల్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు సమావేశం కానున్నారని తెలిపారు. సింగరేణిలో వివిధ హోదాల్లో పని చేస్తున్న బిసి నాయకులంతా హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు దేవులపల్లి రాజేందర్, నూనె శ్రీనివాస్, ఇప్పల్‌పల్లి సతీష్, కదారి కుమారస్వామి, చెరుకు శ్రీనివాస్, బూర జగన్, గణపతి, దామోదర్ తదితరులున్నారు.

# మాటలకు అందనిది అమ్మ ప్రేమ

## - బిఆర్‌ఎస్ నాయకురాలు, జడ్పిటిసి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాటలకు అందనిది అమ్మ ప్రేమని బిఆర్‌ఎస్ నాయకురాలు, జడ్పిటిసి కందుల సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని విజయ్ ఎంజె డ్యాన్స్ ఇన్స్టిట్యూట్‌లో సోమవారం రాత్రి ఏర్పాటు చేసి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇన్స్టిట్యూట్‌లోని చిన్నారుల తల్లులతో కలిసి కేక్ కట్ చేసి, తల్లులకు మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ అనే పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఇలా చెప్పుకుంటూ పోతే అమ్మ కోసం అనంతం ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో విజయ్ ఎంజె డ్యాన్స్ మాస్టర్ విజయ్, డాక్టర్ సంక్షేమ, శోభ, కొండ దివ్య, కె.సంతోషిని, రోజా, వియోనా, జాహ్నవి, అశ్విక, చైత్ర, లాస్య, మన్విక, ధన్విక, ప్రేమ్ తదితరులున్నారు.

# నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

చీఫ్ మినిస్టర్స్ కప్ 2023లో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి పోటీలు నేటి నుంచి ఎన్టీపీసీ టిటిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడా పోటీల నోడల్ అధికారులు శ్రీనివాస్, రమ్య, నోడల్ తెలిపారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్ల, 200 మీటర్ల పరుగు, షాట్‌పుట్, లాంగ్ జంప్‌తోపాటు ఖోఖో, ఫుట్ బాల్ నేడు నిర్వహిస్తామని, కబడ్డీ, వాలీబాల్ ఈ నెల 17న నిర్వహిస్తామని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఉదయం 8గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన 18 అర్జీదారుల నుండి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్‌డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్‌డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ బండి సంజయ్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి వివాహం సోమవారం జరుగగా, ఈ వేడుకల్లో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్టీ రాష్ట్ర నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి, ముస్తాబాద్ మండల ప్రజాప్రతినిధులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కోల్ ఇండియా డైరెక్టర్‌ను సన్మానించిన టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కోల్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ వీరారెడ్డి గోదావరిఖనికి వచ్చిన సందర్భంగా టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట పలువురు టిబిజికెఎస్ నాయకులున్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణ

- కొనసాగనున్న కాంగ్రెస్ జైత్రయాత్ర...
- చీటి ఉమేష్‌రావు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు
- సుమారు 40 మంది పార్టీలో చేరిక



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చీటి ఉమేష్‌రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. అంతకుముందు మండేపల్లి బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇది మండేపల్లి గ్రామం నుండి శుభారంభమైందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతులకు ఎప్పుడూ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు, రైతుల పట్ల ఇప్పుడున్న ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని మండిపడ్డారు. కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో పార్టీ గెలుపుతో కార్యకర్తలలో సంతోషం రెట్టింపు అయిందన్నారు. నిరుద్యోగ యువతకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు 4 వేలు నిరుద్యోగ భృతి, రైతులకు 2500 గిట్టుబాటు ధర, రైతులకు ఏకకాలంలో 2 లక్షల మాఫీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల రుణమాఫీ, గ్యాస్ సిలాండర్ ధర 500కే స్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు సాహెబ్ ఖాన్, జిల్లా యూత్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్, ఒరుగంటి తిరుపతి, ఎడమల భూపాల్‌రెడ్డి, కటకము రాజశేఖర్, ఆసరి బాలరాజు యాదవ్, కొత్త రవిగౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పన్యాల దుర్గారెడ్డి, ఆసాని మైపాల్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న విద్యుత్ తీగలు.. పట్టించుకోని అధికారగణం..

- కండ్ల ఎదుట కనిపించినా కానరాని చర్యలు..
- మృత్యు పాషాలవుతున్న లూజ్ వైర్లు...
- ఫిర్యాదు చేసినా కానరాని వైనం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** అధికారులు సెస్ పాలకవర్గం నిర్లక్ష్యం ప్రాంత రైతులకు శాపంలా పరిణమించింది. పలు గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు మృత్యు పాషాలవుతున్నాయి. కళ్లెదుట కనిపించినా చర్యలు మాత్రం కానరావడం లేదని ఈ ప్రాంత రైతులు ప్రజలు బాహాటంగా ఆలోచిస్తున్నారు. గంభీరావుపేట మండలంలోని నాగంపేట మల్లుపల్లి పొన్నాలపల్లి లక్ష్మీపూర్ దమ్మన్నపేట తదితర గ్రామాలలో విద్యుత్ తీగలు వేలాడుతున్నా పట్టించుకున్న నాథుడే లేదని ప్రాంత రైతులు మండిపడుతున్నారు. నిత్యం పొలాల వద్దకు వెళ్లకుండా ఉండలేని రైతులు పలు గ్రామాలలో వేలాడుతున్న విద్యుత్ తీగలతో నిత్యం మృత్యువుతో పోరాటం చేయవలసిన పరిస్థితి నెలకొని ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలు కోతకు వచ్చి హార్వేస్టర్లతో కోత పట్టాలన్నా ఎక్కడ విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం సంభవిస్తుందోనని రైతులు దిగాలు చెందుతున్నారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ శివారులో చేతికొచ్చిన పంట పొలం కోతపట్టే క్రమంలో హార్వేస్టర్‌కు సర్వీస్ వైర్ తగిలి యువకుడైన హార్వెస్టర్ యజమాని అన్నం రాజశేఖర్‌రెడ్డి ఇటీవల మృత్యువాతకు గురయ్యాడు. పొలం పనులకు వెళ్లాలన్న వేలాడుతున్న విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికి అందే విధంగా వేలాడుతున్నాయని అధికారులకు విన్నవించినా తమకేమి పట్టనట్లుగా పెడచెవిన పెడుతున్నారు తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. పంట పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, ట్రాన్స్ఫార్మర్ల నుండి వెళ్లే మెయిన్ లైన్ చేతికి అందే విధంగా ఉన్నాయని మల్లుపల్లి గ్రామానికి చెందిన మరాఠి బూదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ట్రాన్స్ఫార్మర్‌ంపై ఫీజు పోతే గంటల తరబడి అయినా ఆయా గ్రామాల హెల్పర్లు ఫ్యూజ్‌వైర్ వేసే పరిస్థితి లేదన్న విమర్శలు లేకపోలేదు. ఎక్కువ లూజ్ వైర్లు ఉన్నచోట అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లూజ్ వైర్లును సరిచేయాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల ద్వారా గాలి దుమారం సంభవించినప్పుడు పంట పొలాల్లోని లూజ్ వైర్లు ఎక్కడ తెగి పంట చేనులో పడుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకవర్గం సభ్యులు తక్షణం స్పందించి గ్రామాల్లో నెలకొన్న లూజ్‌వైర్లకు మరమ్మతులు పనులు చేపట్టాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.



**లూజ్‌వైర్లపై సర్వే చర్యలు..**

– సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు...

మండల పరిధజలోని పలు గ్రామాలలో నెలకొన్న లూజు వైర్లపై సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకోనున్నట్లు సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు అన్నారు. లూజ్ వైర్లు ఉన్నచోట వైర్లను టైట్ చేయడం పోల్‌కు పోల్ మధ్య భారీ వ్యత్యాసం ఉన్నచోట అదనంగా మరో పోల్ వేయనున్నట్లు తెలిపారు. గతంలోని ఐదేళ్ల పాలకవర్గంలో మండలంలో ఎక్కడా లూజ్ వైర్లపై చర్యలు తీసుకోలేదన్నారు. లూజ్ పోల్స్ పేరుతో మాత్రం నిధులు డ్రా చేశారని వివరించారు. మెయిన్ రోడ్డుకు అడ్డంగా ఉన్న దగ్గర అదనంగా 9 మీటర్ల పోల్ వేసి విద్యుత్ వైర్లను పైకి లేపనున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే లూజ్‌వైర్లపై సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# 14 మందితో వేములవాడ అగ్రహారం దేవస్థాన నూతన రెనోవేషన్ కమిటీ ప్రమాణ స్వీకారం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయ రెన్నోవేషన్ కమిటీ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవునికి, భక్తులకు సేవ చేయడం ఎంతో అదృష్టమని కమిటీ సభ్యులందరూ సమిష్టిగా ఆలయ అభివృద్ధికి ముందుండాలన్నారు. ఈ దేవాలయానికి ఎక్కడ నుంచో భక్తులు వస్తుంటారని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ ముందు భాగం సీసీ, షెడ్డుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయాన్ని చిన్న కొండగట్టుగా తీర్చి దిద్దుతామన్నారు. ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే నిధుల ద్వారా 7 లక్షలతో వారంలో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెన్నోవేషన్ కమిటీ సభ్యులుగా చేపూరి నాగరాజు, పర్వతి భూమేష్‌గౌడ్, నేరెళ్ళ భాస్కర్‌గౌడ్, వనపట్ల నర్సింహారెడ్డి, కొమ్మనబోయిన అభిమన్యు, మెర్గు జల, బోయిన శ్రీనివాస్, ఆరె సత్యనారాయణ, పెరుమాండ్ల రవిచందర్‌గౌడ్, జంగిటి సంజీవ్, ఆకుల వెంకటేష్, తాళ్లపల్లి సత్యనారాయణ, సిద్దంసెట్టి శ్రీనివాస్, కుసుంభ జనార్ధన్ వున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, తెరాస జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జడ్పీటీసీ, ఎంపీపీ, తెరాస కార్యకర్తలు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత

- నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు
- 8 మంది ఉద్యోగులకు నూతన వేతన చెక్కు పంపిణీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘంలో పనిచేస్తున్న 4000 మంది సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడం బంగారు తెలంగాణకు నిదర్శనమని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీవో నెంబర్ 44 ప్రకారం మొదటి నెల వేతన చెక్కును సహకార సంఘంలో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులకు చెక్కును అందజేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం బంగారు తెలంగాణకు ఇది నిదర్శనమన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో సహకార సంఘాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. అలాంటి సహకార వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించడం అభినందనీయమన్నారు. తద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న బాధ్యత వారిలో పెరుగుతుందన్నారు. మొట్టమొదటి వేతన చెక్కులు అందుకున్న సీఈవో రాజిరెడ్డితో పాటు ఉద్యోగులు, సిబ్బంది ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సహకర సంఘం సిబ్బంది సత్యంరావు, పురం విష్ణు, మహేందర్, అక్కపల్లి నాగరాజు, డైరెక్టర్లు పురం రాజేశ్వరరావు, మల్యాల రాజ్వీర్, రాజిరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తొలగించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన కిసాన్ కాంగ్రెస్ కమిటీ

**చందుర్తి, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించే ముందు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని, ధాన్యం తరలింపులో లారీల కొరత లేకుండా చూడాలని, వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, చందుర్తి మండల అధ్యక్షులు బాణాల రవీందర్‌రెడ్డి, లింగయ్య, సత్యం, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

**- గజసింగవరంలో కంటి వెలుగు ప్రారంభం**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైనవి కండ్లని, రాష్ట్రంలో దృష్టిలోపం ఉన్న ప్రతిఒక్కరికి పరీక్షలు నిర్వహించి వారికి కంటి అద్దాలు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో బృహత్తర కరమైన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి బాలరాజ్, వైద్యాధికారులు సుమన్, అజయ్, ప్రదీప్, సిహెచ్‌వో రమేష్, నాయకులు కమ్మరి రాజారాం, దేవేంద్రం, రామ్‌రెడ్డి, అశోక్, రాజు, చంద్రం, ఏఎన్ఎంలు రాణి, హేమలత, కృష్ణకుమారి, రాజేశ్వరి, ఆశావర్కర్లు, జ్యోతి, సుమలత, జ్యోతిలతో పాటు పాల్గొన్నారు.

# దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు దళితబంధు

**- వేములవాడ రూరల్ గ్రామాల్ల దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు దళిత బంధు ఎంతగానో దోహదపడుతు ందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వట్టెంల, నమిలి గుండుపల్లి, ఎదురుగట్ల, చంద్రగిరి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే దళితబంధు యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి దశలో 10 కోట్లతో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్టంం వచ్చాక అభివృద్ధి పథకాల్లో దళితబంధు ప్రత్యేకం అన్నారు. 1100ల యూనిట్లను ప్రారంభించు కొనేందుకు శాసన సభ్యులకు 110 కోట్ల రూపాయలను మంజూరు చేశారని త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాణి, సెస్ డైరెక్టర్ దేవరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, గోస్కుల రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డేంజరస్ బైపాస్ చౌరసా

**- హెచ్చరిక బోర్డులు లేవు... లైట్లు లేవు...**

**- చీకట్లో ప్రయాణికుల తికమక**



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :** సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్‌రోడ్డు వద్ద ప్రమాదకరంగా మారింది. బైపాస్ నిర్మాణం జరిగి వాహనాలు కూడా వెళ్తున్నాయి. చంద్రంపేట నుండి నిమ్మపల్లి వెళ్లే పాత రోడ్డు రగుడు నుండి వెంకటాపూర్ వరకు వేసిన కొత్త బైపాస్ రోడ్డు చంద్రంపేట ముష్టిపల్లి వద్ద జంక్షన్ అవుతుంది. ఈ జంక్షన్‌లో కేవలం డివైడర్లు పోసి మధ్యలో గ్యాప్ ఇచ్చి వదిలిపెట్టారు. ఇక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో చౌరస్తా ఉన్నట్లు వాహనదారులకు తెలియడం లేదు. కొత్త బైపాస్ పైన వంద స్పీడుతో వస్తూ చంద్రంపేట నుండి వచ్చే వారిని ఢీకొడుతున్నారు. గతంలో ఓ వ్యక్తి బైక్ ఢీకొట్టి చేయి విరగిపోయింది. రాత్రిపూట వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఎలాంటి లైట్లు లేకపోవడంతో నాలుగు రోడ్ల కూడలిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొత్తవారైతే సిరిసిల్ల-వేములవాడకు వెళ్లే దారులు తెలియక చాలా దూరం వెళ్లాక వారు వెళ్లాల్సిన రూట్ తెలుసుకొని తిరిగి వస్తున్నారు. ఈ చౌరస్తా నిర్మాణం మున్సిపల్‌శాఖ నుండి చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులు అంటున్నారు. ఈ చౌరస్తాను ఆనుకొని వ్యవసాయ బావి ఉంది. రోడ్డుకు ఓవైపు రైతులు వడ్ల కల్లాలు పోశారు. దీంతో వన్‌సైడ్ వే అయింది. రద్దీ కూడా చాలా పెరగడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే హెచ్చరిక బోర్డులు లైటింగ్‌తో పాటు తాత్కాలిక చౌరస్తా నిర్మాణం చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- ఎంపీపీ పడగల మానస**

**- అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండలంలోని పద్మనగర్ కస్తూర్బా పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎంపీపీ పడగల మానస పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు నిర్వహిస్తుందనానరు. యువత క్రీడలను వినియోగించుకోవాలన్నారు. క్రీడల వల్ల స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రమేష్, ఎంపిడివో లచ్చాలు, ఎమ్మార్వో సదానందం, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ కోడి అంతయ్య, స్థానిక సర్పంచ్ ముదారి పోచయ్య, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రసమయి జన్మదిన వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో రసమయి జన్మదిన వేడుకలను సాంస్కృతిక కళాకారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ రాష్టంలో పేద కళాకారుల పక్షాన పెద్దన్నలా ఉంటూ నిత్యం వారి క్షేమాన్ని కోరుతూ ప్రజా సేవలో ముందుంటున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తున్న రసమయి బాలకిషన్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్విండో చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల జాగృతి అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, సాంస్కృతిక సారథి కళాకారులు ఎడమల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, పొద్దుపొడుపు శంకర్, పొత్తూరి రాజు, వంతడపుల గణేష్, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ళ పర్శరాములు, పూదూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, కిన్నెర, శ్రీలత, అంతడుపుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రాజుకు ప్రతిభా పురస్కారం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జూనియర్ అధికారి, మై గిఫ్ట్ రూపశిల్పి, ప్రముఖ కవి, అనువాదకుడు డాక్టర్ పెరుక రాజు పంజాబ్‌లోని పాకిస్తాన్ బార్డర్ సమీపం ప్రాంతంలో భారతీయ డేరింగ్ సైనికులకు నిర్వహించిన ఫిజికల్, బాటిల్ ఎఫిసిఎన్సీ టెస్ట్‌ల్లో పెరుక రాజు తొలిస్థానం నిలిచి రెండు పతకాలు దక్కించుకున్నారు. భారతదేశం గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డగా కలంలోనే కాదు కరవాలంలోను ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రాజును కల్నల్ బ్రజేంద్ర సింగ్ బోర, ఆర్మీ అధికారులు, సైనికులు తదితరులు అభినందించారు. రాజు ఇప్పటికే పలు అవార్డులు, పతకాలు దక్కించుకున్నారు.

## వీవోల సమ్మెకు సిఐటియు మద్దతు



**చందుర్తి, ప్రభాతవార్త :** తమ వేతనాలు పెంచాలని కోరుతూ వివోఏలు శనివారం నుండి నిరాహార దీక్ష చేపట్టగా వీరికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణలు సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని, వారి వేతనాలను 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా ఐదు లక్షలు కేటాయించాలని, ఆరోగ్యభీమా చేపట్టాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు స్వరూప, ప్రధాన కార్యదర్శి వినోద, సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మండల కిసాన్ సెల్ అధ్యక్షుడిగా నరసింహా రెడ్డి

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడిగా గడ్డం నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తూకుంట్ల రవీందర్ రెడ్డిని సోమవారం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి నియమించారు. ఈ మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు టి. జీవన్ రెడ్డి వారికి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, రాజిరెడ్డి, మొండయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దంపతులకు సేవా నంది

### -- రవి కుమార్ - మంజులకు హైదరాబాద్‌లో ప్రదానం

### -- కరోనా సమయంలో చేసిన సేవలకు గుర్తింపు

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):



వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఏటా ప్రదానం చేసే నంది అవార్డులను హైదరాబాద్‌లో ఆదివారం ప్రధానం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 200 మందిని అవార్డులకు ఎంపిక చేశారు. ఇందులో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీకి చెందిన ఉపాధ్యాయ దంపతులు రవి కుమార్ - మంజుల దంపతులు వేర్వేరుగా నంది అవార్డులకు ఎంపికయ్యారు. రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెస్ట్ సర్వీస్ అవార్డు - 2023 ను జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఎస్ శ్రీనివాస్ రాజు, సెంట్రల్ జోన్ ఏసిపి రామదాసు తేజావత్, ప్రముఖ నటి మైథిలి చేతుల మీదుగా అందుకున్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం, వృద్ధుల ఆశ్రమంలో 300 మందికి అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు చేసినందుకు అవార్డుకు ఎంపిక చేశారు. తనకు నంది అవార్డు బాధ్యత పెంచిందన్నారు. ఎదుటివారికి సాయం చేయాలన్న లక్ష్యంతో తమ వంతు సహకారం అందిస్తున్నామని రవి కుమార్ - మంజుల దంపతులు తెలిపారు. అవార్డు ఇచ్చిన ప్రోత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

## బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, (ప్రభాతవార్త):



నేడు మంథనిలో నిర్వహించే బిపి మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ముత్తారం మండల ప్రజలు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎంపిపి జక్కుల ముత్తయ్యతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేతుల మీదుగా ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు అధిక సంఖ్యలో కార్యక్రమానికి తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, మేదగోని సతీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సదానందం, మధూకర్ తదితరులున్నారు.

## సిఎం కప్ - 2023 క్రీడా పోటీలను ప్రారంభించిన విప్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### -- క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తియ్యడానికి సిఎం కప్ - 2023

### -- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, (ప్రభాత వార్త):

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సిఎం కేసీఆర్ సిఎం కప్ -2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతో సిఎం కప్ - 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడ అంశాల్లో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సిఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ కౌన్సిలర్లు, తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపిడివో కల్పన, క్రీడాకారులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నా సల్లంగా చూడు..... మళ్ళీ వస్తాం.....

### -- కొండగట్టులో ముగిసిన పెద్ద హనుమాన్ జయంతి

### -- మొక్కులు తీర్చుకున్న 2 లక్షలకు పైగా భక్తులు



మల్యాల, (ప్రభాత వార్త):



కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలలతో పాటు ఇతర ప్రాంతాల నుండి కూడా సుమారు రెండు లక్షలకు పైగానే భక్తులు దీక్ష స్వాములు తరలివచ్చారు. ఈ సందర్భంగా తమ కోరికలను తీర్చాలని మొక్కులు తీర్చుకున్నారు. అనేక మంది దీక్షస్వాములు తమ ఇరుముడులతో వచ్చి దీక్షలు విరమించుకుని తమ మొక్కులు శ్రీ స్వామివారికి అప్పగించుకున్నారు. ఈనెల 12 నుండి 14 అర్థ రాత్రి వరకు దీక్ష స్వాముల రాకతో కొండగట్టు పోటెత్తింది. శనివారం, ఆదివారం రాత్రి సమయాలలో దీక్షాస్వాముల తాకిడితో కొండగట్టు అట్టుడికి పోయింది. తెల్లవారుజాము మూడు గంటల వరకు కూడా మాల విరమణ పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి కోసం బారులు తీరారు. సోమవారం తెల్లవారుజాము వరకు కూడా భక్తుల రద్దీ కొనసాగింది.

ఆదివారం రాత్రి జయంతిని పురస్కరించుకుని దేవదాయ శాఖ మంత్రి సతీమణి విజయ లక్ష్మి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా జగిత్యాల అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ దంపతులు కూడా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించిన కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ప్రధానాచార్యులు జితేందర్, రామకృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### -- మళ్ళీ వస్తాం అంజన్న....

వేలాదిగా దీక్షలు చేపట్టిన స్వాములు తమ మాల విరమణ చేసుకుని సోమవారం తెల్లవారుజామున తిరిగి వారి ప్రాంతాలకు వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా భక్తులు తమను చల్లంగా చూడు అంజన్న,,,, మళ్ళీ దీక్షలు స్వీకరించి మొక్కులు తీర్చుకుంటాం అని వారు జై శ్రీరామ్.... జై హనుమాన్ నామస్మరణలతో శ్రీ స్వామివారిని వేడుకున్నారు.

## తాటిపల్లిలో సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరిగే గ్రామీణ క్రీడా పోటీలలో ఎంపికైన వారిని జిల్లా ఆటల పోటీలకు ఎంపిక చేస్తారని, గ్రామస్థాయిలో క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకుగాను యువతకు క్రీడల్లో భాగస్వామ్యం చేసి వారిని ఉత్తేజపరచడానికి ముఖ్యమంత్రి సిఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిటిసి చిన్న దుర్గయ్య, మాజీ డైరెక్టర్ సురేందర్ పాల్గొన్నారు.

## హనుమాన్ పెద్ద జయంతిని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

మల్యాల, (ప్రభాత వార్త):



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుని విజయవంతం చేసినందుకు కొండగట్టు ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ టంకశాల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో మూడు రోజుల పాటు ఘనంగా జరిగిన జయంతోత్సవాలకు వేలాదిమంది భక్తులు దీక్ష స్వాములు హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు గాను ఉత్సవాల సందర్భంగా విధులు నిర్వహించి సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఉత్సవాలకు సహకరించి విజయవంతం చేసేందుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా ఎస్పీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఆలయంలో భక్తులకు అందుబాటులో సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులు సిబ్బందికి కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించిన పోలీసులకు కొండగట్టు అంజన్న ఆలయం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఈవో వెంకటేష్ తెలిపారు.

## లక్కారంలో కంటి వెలుగు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సోమవారం ప్రారంభమైంది. సర్పంచ్ అత్తె లలిత, ఎంపిటిసి ఒద్ది తిరుమలతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అత్తె లలిత మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధ పడుతున్న పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు కంటి అద్దాలను కూడా అందించడం జరుగుతుందని, కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జమాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, ఎంపిడిఒ కలికోట శ్రీనివాస్, ఎంపిఒ బైరి వేణు మాదవ్, కంటి వెలుగు క్యాంప్ ఆఫీసర్ కొట్టె కుమార్, నాయకులు మాదాసి రమేష్, కనవేన రవి, కాసిపేట మధునయ్య, రాజబాబు, సంపత్, వైద్య సిబ్బంది శోభారాణి, శ్రీనివాస్, పుష్పలత, కళావతి, కల్పన, లత, రజిత, శశికళ, జోష్న, రాజేశ్వరీ తదితరులున్నారు.

## నేడు ఎంపిడిఓ కార్యాలయంలో సిపిఆర్‌పై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐకెపి, ఈజీఎస్, పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు కార్డియో పల్మనరీ రిసెస్టేషన్ (సిపిఆర్)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో కార్యక్రమానికి హాజరై, సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని, ప్రమాదంలో ఉన్న వారిని సిపిఆర్ ద్వారా కాపాడాలని సూచించారు.

## మైదంబండలో పైప్ లైన్ ధ్వంసం

### - వృథాగా పోతున్న నీరు - పట్టించుకోని అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలోని బిసి కాలనీలో పైప్‌లైన్ ధ్వంసం అయ్యింది. భారీ వాహనాల రాకపోకల కారణంగా ఈ నీటి పైప్‌లైన్ ధ్వంసం అయ్యి నీరు మార్గం గుండా వృథాగా పోతుంది. దీంతో మంచినీరు సరఫరా అయ్యే క్రమంలో నీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. నీటి పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని వెంటనే నీటి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## గంగదేవమ్మ తల్లి పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి, మే 15, ప్రభాతవార్త:

భీమారం గ్రామంలో జరిగిన గంగదేవమ్మ తల్లి పండుగకి ముఖ్య అతిధిగా సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మరియు వారి కుమారుడు డాక్టర్ బడుగుల యశ్వంత్ యాదవ్ హాజరై బోనాల సర్పణ సందర్భంగా అక్కడి వారితో కలిసి బేరి వాయించి అనంతరం అమ్మవారి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మట్టపల్లి లింగయ్య, కొరివి వీరస్వామి, పెద్దగొల్ల జానయ్య, భయ్య లివిన్, వంశీ, శివ యాదవ్, శ్రీకాంత్, ఎల్లయ్య, కొమ్ములు మరియు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ అశోక్ కుమార్ ఆర్థిక సహకారంతో పెద్దపల్లి గవర్నమెంట్ మాత శిశు ప్రసూతి వార్డులో ఉన్న ప్రసూతి మహిళలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వారు రానున్న కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమాజహితం కోసం కార్యక్రమాలు చేయాలని, పెద్దపల్లి అభివృద్దే ధ్యేయంగా వారు ముందుకు వెళ్తున్నారని, వారికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, రమేష్, చొప్పరి వంశీ, కౌన్సెలర్ లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, ఉప్పు రాజ్‌కుమార్, వెన్నం రవీందర్, పల్లె మధు, కుక్క మనోజ్, సాయి, హర్షిత్ తదితరులున్నారు.

## ఐకెపి విఓఏ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



తమన్యాయమైన డిమాండ్ల సాధనకోసం సమ్మెచేస్తున్న ఐకెపి వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారిని న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఐకెపి వివోఏల సమ్మెశిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వివోఏ ఆయనకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కెసిఆర్ వివోఏలకు రూ.10వేల గౌరవవేతనం ఇస్తామని చెప్పి నేడు మాటమార్చాడని ఆయన అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వివోఏలను హేళనగా చూశారని మహిళా సాధికారితపైన గొప్పగా చెప్పుకునే నాయకులు వివోఏలు కనిపించటం లేదా అన్నారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులు పరిగణించాలని వారికి రూ.26వేలు వేతనం చెల్లించాలని, వారికి ఉదో్యగభద్రత కల్పించాలన్నారు. ప్రతినెల వేతనాలు వారి బ్యాంకుఖాతాలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.వివోఏల సమ్మెకు భారతీయ జనతాపార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొకన్వీనర్ నాంపల్లి రమేష్, బిఎస్‌పి నియోజకవర్గ ఇంఛార్జీ చిలువేరి సతీష్, ముత్తారం మండలం ఇంఛార్జీ పోతరవేన క్రాంతికుమార్, నాయకులు సబ్బని సంతోష్, భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి, దాసరి శ్రవణ్, శంకర్, కురుమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథనిపట్టణంలో మంగళవారం ప్రారంభించే బిపి మండల్ విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభను బిఆర్ఎస్ కార్యకర్తలు, బిసి సంఘాలు, కులసంఘాలు విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ కోరారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మంథనిలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిపి మండల్ విగ్రహావిష్కరణకు నియోజకవర్గంలోని బిసి నాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంటి ప్లాటు స్థలం అడగకపోతేనే ధాన్యం కొనుగోలు చేస్తాం

ఆలేరు, మే 15, ప్రభాతవార్త:



ఇంటి ప్లాటు స్థలం అడగకపోతేనే ధాన్యం కొనుగోలు చేస్తామని ఆలేరు మండల కేంద్రంలో గొలనుకొండ గ్రామంలో సోమవారం రోజున సంఘటన చోటుచేసుకుంది. స్థానిక రైతులు తండ జ్యోతి, తొండ యాదగిరి, తండ ఉప్పలయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోవడం కస్నీటి గోస, ఆలేరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అధికారుల వితండవాదం చేస్తున్నారని, లిఖితపూర్వకంగా ప్లాటు వద్దని రాసిస్తే ధాన్యంని కాంటాకు వేస్తాం అని లేకపోతే కొనుగోలు చేయమని ఎవరు ఏమి చేస్తారో చేసుకోండని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ప్లాటుకు రైతులు విక్రయించే ధాన్యానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్న రైతులు అనంతరం ఇలాంటి షరతులు లేకుండా దాన్ని కొనుగోలు చేయాలని కల్లం వద్ద నిరసనకు దిగారు, రైతుల నిరసన దర్నాకు తెలంగాణ బీసీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బీమగాని హరిబాబు సంఘీభావం తెలిపి ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంబించాలని డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారానికి సిఎం చొరవ చూపాలి

చండూరు,15మే,ప్రభాతవార్త:

వివోఏల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వివోఏల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న గ్రామాలలో సేవ చేస్తున్న వివోఏల కృషిని ప్రభుత్వం వెంటనే గుర్తించి, వారిని క్రమబద్ధీకరించాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వారి సేవలు అభినందనీయం అని అటువంటివారికి తక్షణమే ఆరోగ్య భీమా కల్పించాలని అన్నారు. పనిభారాన్ని తగ్గించి వారికి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరివీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వివోఏల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఎల మండల అధ్యక్షులు పడసబోయిన యాదగిరి, మండల కార్యదర్శి అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, సుగుణ, జక్కలి యాదమ్మ, లెంకల రాణి, మాదగోని అరుణ , బోయపల్లి అమృత, గుడిసె కవిత, పుష్పకుమారి, ఆవుల సులోచన, మోక్షరాణి, నారపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్

తిప్పర్తి, మే 15, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సిఎం కప్ అని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈఓ శాంతమ్మ తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగరావు అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడలను ప్రారంభించి వారు మాట్లాడుతూ క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం సంతోషకరమని అని అన్నారు. క్రీడల ద్వారా గ్రామీణ క్రీడాకారులకు తమ ప్రతిభను జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం ఏర్పడుతుందని అంతేకాకుండా గొప్ప క్రీడాకారులను గుర్తించి వెలుగులోకి తెచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంత మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తన ప్రతిభను సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఎంపిఒ నరసింహస్వామి, కోచ్ మహమ్మద్ బాబర్, జంగారెడ్డిగూడెం సర్పంచ్ తండు జానమ్మ పాల్గొన్నారు.


# పేదింటి బిడ్డలకోసం మాతశిశుకేంద్రంలో కూలర్ల ఏర్పాటు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని మాతాశిశుఆరోగ్య కేంద్రంలో పేదింటి బిడ్డలు కాన్పులకు వస్తారని వారికి ఎండకాలం ఎండవేడిమితో ఇబ్బందులు ఎదురుకాకుండా పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూలర్లను సోమవారం జడ్పీచైర్మన్ పుట్ట మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడికి కాన్పులకు వచ్చే వారు అందరు బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలే ఉంటారని వీరికి కావల్సిన అవసరాలను ఆసుపత్రికి చేర్మన్‌గా ఉండే ఎమ్మెల్యే ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆకలి తెలియని వారికి అధికారం ఇచ్చినన్ని రోజులు ఇవే పరిస్థితులు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కేవలసం తన కుటుంబ స్వార్థం కోసం ఆలోచన చేస్తుంటాడని వారి కుటుంబం విలాసవంతమైన జీవితం గడుపుతూ ప్రజలను పట్టించుకోడని ఆయన అన్నారు. శ్రీపాదట్రస్టు పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని అసలు ట్రస్టు ఎక్కడుంది దాని సేవలు ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. ఆసుపత్రిలోకి వచ్చే పేదవారికి సేవచేయకపోగా ఇక్కడ కాంట్రాక్టుగా విధులు నిర్వహిస్తున్న మైనార్టీలను ఇబ్బందులు పెడుతున్నాడని ఇక్కడ వాటర్‌పైపులైన్లను కట్‌చేసి ప్రభుత్వాన్ని బదనాం చేయటానికి ఎమ్మెల్యే దుష్ప్రచారం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రజలను కేవలం ఓట్లువేసే యంత్రాలనుగా చూస్తున్నారని ఆయన అన్నారు. ఆసుపత్రిలో గతంలో ఏసిలు పెట్టించామని నేడు కూలర్లను పెట్టామని ఆసుపత్రి వరదల్లో మునిగిపోయి ఇక్కడి పరికరాలు పాడైపోతే తామే ముందుకు వచ్చి అన్ని వసతులు మెరుగు పర్చామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ప్రజలు ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, సూరయ్యపల్లి సర్పంచ్ భీముని పుష్ప వెంకటస్వామి, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చిమ్మ చీకట్లో ఇందిరమ్మ కాలనీ మెయిన్ రోడ్డు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని గూడెం బస్టాండ్ నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు వెళ్లే మెయిన్ రోడ్డు వెంట వీధి దీపాలు లేక కాలనీకి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఏ చిన్న అవసరం వచ్చిన కాలనీ నుంచి గ్రామంలోకి వెళ్లాల్సిన తప్పని పరిస్థితి. అయితే చీకటి పడిందంటే ఈ మార్గం గుండా వెళ్లాలంటే పాదాచారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చీకట్లో ఏమి కనిపించక కాలినడకన వెళ్లే వారు సెల్, టార్చ్ ఉపయోగించాల్సిన దుస్థితి నెలకొంది. అయితే దారి గుండా వెళ్లే క్రమంలో పాములు, తేళ్లు కాటు వేస్తాయని కాలినడకన వెళ్లే వారు భయాందోళన సైతం వ్యక్తం చేస్తున్నారు. గూడెం గ్రామ కమాన్ నుంచి కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తూతూ మంత్రంగా చీఫ్ మినిస్టర్ కప్ పోటీల ఏర్పాట్లు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ పోటీల ఏర్పాట్లు అధికారులు మొదటి రోజు తూతూ మంత్రంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు గ్రామాల్లోని యువత గ్రామీణ క్రీడల్లో రాణించాలనే సదుద్దేశ్యంతో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీల విషయం మండలంలోని అన్ని గ్రామాల యువతకు చేరలేదని పలువురు గ్రామీణ క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో సుమారు ఇరవైకి పైగా గ్రామాలు ఉండి, ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి యువతను గ్రామీణ క్రీడల వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తా ఉంటే కేవలం వాలీబాల్‌కు మొదటి రోజు వరకు ఎనిమిది టీంలు మాత్రమే రావడం, మిగతా పోటీలకు రెండు, మూడు టీంలే పేర్లు నమోదు కావడాన్ని బట్టి అధికారులు గ్రామాల్లో ప్రచారం ఎంత నిర్వహించారో అర్థం చేసుకోవచ్చు. అలాగే పోటీలు నిర్వహిస్తున్న ప్రాంతంలో కనీసం టెంట్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో మండుటెండలోనే క్రీడాకారులు, ప్రేక్షకులు ఉండిపోయారు. తాగే నీరు కూడా ఎండ వేడికి వేడి కావడంతో అవే నీటిని తాగాల్సి వచ్చింది. స్పోర్ట్స్ మెటీరియల్ విషయానికి వస్తే గ్రౌండ్‌లో పోసిన సున్న మాత్రమే కొత్తగా కనబడటం కొంత మెరుపు. కనీసం పోటీలకు సంబంధించిన ఫ్లెక్సీని కూడా ప్రాంగణంలో ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. మిగతా రెండు రోజులైనా క్రీడాకారులకు అన్ని వసతులు సమకూర్చి ప్రభుత్వానికి మచ్చ రాకుండా, క్రీడాకారులకు ఇబ్బంది కాకుండా చూడాలని పలువురు క్రీడాకారులు, ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

## సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా పెంపునకు సంబంధించి సింగరేణి డైరెక్టర్లు ఎన్.బలరాం, సత్యనారాయణ రావు, ఎన్‌వికె శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డిలు సోమవారం అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఆర్జీ 2 ఏరియాలో రాబోయే రోజుల్లో ఉత్పత్తి పెరుగుదలకు, వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా నాలాల పునరుద్ధరణ, ఓబి రిమూవల్‌పై ప్రణాళికలు సిద్ధం చేసి, అన్ని చర్యలు తీసుకున్నట్లు ఏరియా జీఎం ఎ.మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డ్రాగ్‌లైన్ ఇన్‌ఛార్జి విజయ్ కుమార్ తదితరులున్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గురుకుల ఉపాధ్యాయుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం అర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు మే 25 నాటికి దరఖాస్తులు సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయుల పోటీ పరీక్షకు ఉచితంగా శిక్షణ అందిస్తుందని, ఆసక్తి గల యువతీ, యువకులు మే 25లోపు ఆన్‌లైన్‌లో సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందగోరే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలని, గురుకుల పరీక్షకు సంబంధించి నియామకాలకు అనుగుణంగా విద్యార్హతలు ఉండాలని అన్నారు. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న అభ్యర్థులు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారు బిసి స్టడీ సర్కిల్ శిక్షణకు అర్హులు కారని తెలిపారు. గురుకుల ఉపాధ్యాయుల పరీక్షలకు ఉచిత శిక్షణ కరీంనగర్ బిసి సర్కిల్ నందు నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాల కోసం కార్యాలయ ఫోన్ నెంబర్ 0878-2268686 నెంబర్ నందు గానీ, కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో కార్యాలయ వేళల్లో సంప్రదించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిపై సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్, డైరెక్టర్ పిపి జి.వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఐఅండఎం డి.సత్యనారాయణ అన్ని ఏరియాల జిఎంలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాతోపాటు రానున్న వర్షా కాలంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలు, పలు విషయాలపై ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 నుంచి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం సిపిపి నర్సింహారావు, జిఎం ఈఅండ్ఎం జగన్మోహన్ రావు, ఇన్‌ఛార్జి జిఎం బానోతుల సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఓసిపి 5 చంద్రశేఖర్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, డిజిఎం ఈఅండ్ఎం చక్రవర్తి, ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఎస్ఈ దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా రంజిత్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఏర్పడింది. ఈ సమావేశంలో గత సంవత్సరం లయనిస్టిక్ ఇయర్ క్యాలెండర్‌లో చేసిన పలు సేవ కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. కాగా నూతన అధ్యక్షుడిగా నోముల రంజిత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్, ట్రెజరరీగా రాడె ఆశోక్, ఉపాధ్యక్షుడిగా పుప్పాలనర్సయ్యలు ఎన్నికయ్యారు. పూర్తి స్థాయి కమిటిని త్వరలో సభ్యుల సమ్మతితో త్వరలో ప్రకటించనున్నట్లు అధ్యక్షుడు రంజిత్ తెలిపారు.

## బాధితులకు నష్ట పరిహారం అందించాలని వినతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం జొన్న గడ్డి తిని ఎనిమిది గేదెలు మృతి చెందగా బాధితులైన గేదెల యాజమానులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు బాధిత రైతులతో కలిసి తహసీల్దార్ మహేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు టిజెఎస్ నాయకులు మాట్లాడుతూ ఒకవైపు ఆకాల వర్షాల వల్ల పంట నష్టం వాటిల్లి కోలుకోలేని స్థితిలో ఉండగా యాదృచ్చికంగా అనుకోకుండా పశువులు జొన్న లావ తిని అకాల మృతి చెందడం తమను మరింత కృంగ దీసిందన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి గూడ రాజరెడ్డి, చింతకుంట శంకర్, కంతి మోష్ సంజీవ్, బాధిత రైతులు బర్రె మహేందర్, పత్తిరెడ్డి రమేష్, పుస్తెమ్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని, ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా ఎదుర్కోవాలి గానీ, ఆత్మహత్యలు చేసుకోవద్దని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు. గోదావరిఖనిలోని చైతన్య పురి కాలనీకి చెందిన గాజుల ప్రశాంత్ గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకోగా, ఈ మేరకు ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని అన్నారు. చనిపోవడానికి ఉన్న ధైర్యాన్ని బతకడానికి చూపాలని అన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, తిరుపతి, మధు తదితరులున్నారు.

## ప్రజల అర్జిలను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఆర్డీవో వెంకట మాధవ రావు, వీరబ్రహ్మాచారిలతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 42 అర్జీలు రాగా, రెవెన్యూ సంబంధించినవి 28 కాగా, మిగతా 14 అర్జీలు మిగతా వివిధ శాఖలకు చెందినవి ఉన్నాయని అన్నారు.